జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఉల్లా స్టెఫ్ రిపోర్టర్, విద్యాసంస్థల ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
94402 31967

రంగారెడ్డి | శుక్రవారం 20 నవంబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 118 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పనాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail : prajajyothidaily@gmail.com

ప్రాజెక్టులు కట్టుకున్నా కృష్ణా నీటిపై

హక్కులు రావు

అనధికార ప్రాజెక్టులపై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు తేల్చిచెప్పిన కృష్ణా బోర్డు

పల్నాడు వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుపై తెలంగాణ ఫిర్యాదుపై స్పందన

అనుమతి లేని ప్రాజెక్టులపై బోర్డు జోక్యానికి పరిమితులున్నట్టు పునరుద్ఘాటన

బోర్డు అధికార పరిధిని సుప్రీంకోర్టులో సవాల్ చేసిన తెలంగాణ

మళ్లీ బోర్డు జోక్యం కోరుకోవడం పరస్పర విరుద్ధ చర్యే

తెలంగాణ సర్కార్ ధోరణిని తప్పుబట్టిన కృష్ణా బోర్డు

బోర్డుకి అధికారాలు లేక నిర్ణయాలు తీసుకోలేకపోతోంది..



అమరావతి: ఎవరికీ కేటాయించని జలాలు.. మిగులు జలాలు అందుబాటులో ఉన్నాయనే ఊహతో ప్రాజెక్టులు చేపట్టినా.. నిర్మాణం పూర్తయినా ఆ ప్రాజెక్టుల ద్వారా నీటి వినియోగానికి ఎలాంటి చట్టబద్ధ హక్కులు సంక్రమించవని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ) తేల్చి చెప్పింది. ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులను ట్రిబ్యునల్ ఖరారు చేయాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. పునర్విభజన చట్టం--2014లోని 11వ షెడ్యూల్‌లో పొందుపరిచిన 7వ నిబంధన ప్రకారం కొత్త ప్రాజెక్టులకు తప్పనిసరిగా కృష్ణా బోర్డు నుంచి ముందస్తు మదింపు, సాంకేతిక అనుమతులు తీసుకుని.. ఆ తర్వాత అపెక్స్ కౌన్సిల్ ఆమోదం పొందాల్సి ఉంటుందని గుర్తు చేసింది. నాగార్జున సాగర్ నుంచి జలాలను తరలించడానికి ఏపీ ప్రభుత్వం చేపట్టిన పల్నాడు వాటర్ గ్రిడ్ ప్రాజెక్టును అడ్డుకోవాలని తెలంగాణ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి స్పందిస్తూ గురువారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు కృష్ణా బోర్డు ఘాటుగా లేఖ రాసింది. కృష్ణా జలాల వివాదాలు, అనుమతి లేని ప్రాజెక్టుల నిర్మాణాలను అడ్డుకోవాలంటూ రెండు రాష్ట్రాలు పరస్పరం చేసుకుంటున్న ఫిర్యాదులపై చర్యలు తీసుకునే విషయంలో తనకున్న పరిమితులను కృష్ణా బోర్డు మరోసారి గుర్తు చేసింది. ఇరు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీపై కృష్ణా ట్రిబ్యునల్--2 తీర్పు రావాల్సి ఉండటంతోపాటు కృష్ణా బోర్డు అధికార పరిధిని నిర్దేశిస్తూ 2021 జూలై 15న కేంద్రం జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్ అమలుపై సుప్రీంకోర్టులో కేసు అపరిష్కృతంగా ఉండటంతో వివాదాస్పద అంశాలపై జోక్యం చేసుకోవడం, ఆదేశాలు జారీ చేయడంలో ఇబ్బందులు ఉన్నాయని తేల్చి చెప్పింది.

తలకొండపల్లిలో మురుగు ముప్పు..

రోడ్లపై నిలిచిన డ్రైనేజీ నీరు



దుర్వాసనతో అల్లాడుతున్న ప్రజలు..

పందుల స్వైర విహారం

అధికారులు పట్టించుకోకపోవడంతో పెరిగిపోతున్న రోగాల భయం

6



వికారాబాద్‌లో బోరుబావుల తవ్వకాలపై ఉక్కుపాదం.

అనుమతి లేకుండా బోరు వేస్తే సీజ్, క్రిమినల్ కేసులు

యాసంగిలో వరి కాకుండా ఆరుతడి పంటలే సాగు చేయండి

జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

11



పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం



ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గూడూర్ లో భారీ గజమాలతో స్వాగతం పలికిన

సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా ప్రజల మధ్యే ఎమ్మెల్యే..పల్లెల ప్రగతి లక్ష్యంగా వీర్లపల్లి శంకర్

ఇందిరమ్మ ఇళ్లకు ప్రొసిడింగ్లు,చేయూత పింఛన్లు,సిసి రోడ్లు,అండర్ డ్రైనేజ్ పనులు,డ్వాక్రా భవనాలు ప్రారంభం

4



గగన్‌పహాడ్‌లో అప్పచెరువు భూమి కబ్జాకు యత్నం

- అడ్డుకున్న గ్రామస్తులు


సర్వే నంబర్ 90 లో ఎఫ్‌టీఎల్ భూముల చుట్టు కంచె వేసే ప్రయత్నం

రెవెన్యూ, ఇరిగేషన్, హైడ్రా అధికారులు స్పందించాలని గ్రామస్తులు డిమాండ్

2

తలకొండపల్లిలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

తలకొండపల్లి,నవంబర్ 19 (ప్రజాజ్యోతి) భారతరత్న ఇందిరా గాంధీ 109వ జయంతి వేడుకలు గురువారం తలకొండపల్లి మండల కేంద్రంతో పాటు,లింగరావుపల్లి మరియు వెల్జాల్ గ్రామాలలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని,భారతరత్న ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఆమె దేశానికి చేసిన సేవలను,దేశ అభివృద్ధికి,పేదల సంక్షేమానికి చేసిన కృషిని నాయకులు ఈ సందర్భంగా స్మరించుకున్నారు.అనంతరం మండల అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...ఇందిరా గాంధీ చూపిన ధైర్యం,నాయకత్వ పటిమ,దేశభక్తి నేటి యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.దేశ ఐక్యత,సమగ్రత కోసం ఆమె చేసిన త్యాగం ఎప్పటికీ మరువలేమని,పేదల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు,బ్యాంకుల జాతీయీకరణ, హరిత విప్లవం,గరీబీ హఠావో నినాదంతో పేదరిక నిర్మూలనకు చేసిన కృషి వంటి నిర్ణయాలు దేశాన్ని ముందుకు తీసుకెళ్లాయని పేర్కొన్నారు.మహిళా సాధికారతకు, దేశ రక్షణకు ,అంతరిక్ష, శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధికి ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు.ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజాసేవలో కొనసాగుతుందని,ప్రతి కార్యకర్త ఇందిరా గాంధీ చూపిన మార్గంలో నడుస్తూ పేదలకు





అండగా నిలవాలని మండల అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం,మండల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రముఖులు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ నాయకులు దోమ మోహన్ రెడ్డి,ఏఎంసీ డైరెక్టర్లు మిట్టపల్లి అంజయ్య గుప్తా,సి.వెంకట్ రెడ్డి,అజీమ్,సీనియర్ నాయకులు మిన్నాల దేవిడ్,మాజీ సర్పంచ్ బండి రఘుపతి,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ,సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్,పబ్బతి వెంకటయ్య,చెన్నకేశవులు,మాజీ ఉపసర్పంచ్ లు బి.నర్సింలు,అజీజ్ వార్డు సభ్యులు సురేందర్ రెడ్డి,శేఖర్, భాగ్య చెన్నయ్య,లక్ష్మిదేవి,వెంకటయ్య, మాజీ వార్డు సభ్యులు భాస్కర్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,రాములు, ఎల్లయ్య, యాదయ్య, సైదులు, రాఘవేందర్,రాజేందర్ రమేష్,సంజీవ ,సత్యయ్య, రాములు ,ఎండి ఆరిఫ్,వద్దే రాజు,శ్రీను,నరేష్,గణేష్,పులిజాల విష్ణు,చింత కాయల లక్ష్మణ్,బి.రవి కుమార్,ఏ.కృష్ణయ్య గౌడ్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

నవ కంటోన్మెంట్ నిర్మాణమే లక్ష్యం..
ప్రజలకు శాశ్వత మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం

సంజీవయ్య నగర్‌లో ఎమ్మెల్యే శ్రీగణేష్ బస్తీ పర్యటన..
విద్యుత్ సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు

బోయిన్ పల్లి, నవంబర్ 19 (ప్రజా జ్యోతి): సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నవ కంటోన్మెంట్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. ప్రజలకు నాణ్యమైన, శాశ్వత మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు.గురువారం కంటోన్మెంట్ పరిధిలోని 5వ వార్డు సంజీవయ్య నగర్ వీకర్ సెక్షన్‌లో ఎమ్మెల్యే శ్రీగణేష్ బస్తీ పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ వీధుల్లో పర్యటించి స్థానిక ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బస్తీలో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానికులు విద్యుత్ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో వెంటనే మారేడ్‌పల్లి విద్యుత్ శాఖ అధికారిని పిలిపించి సమస్యలను పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.అనంతరం బస్తీ దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించడంతో పాటు వైద్య సేవలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలపై ఆరా తీశారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు.





ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని వైద్య సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి బస్తీలో నాణ్యమైన సీసీ రోడ్లు, మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ, సీవరేజ్ లైన్లు, వీధి దీపాలు వంటి శాశ్వత మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వాటర్, ఎలక్ట్రిసిటీ తదితర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ప్రజలు ప్రతిరోజూ తనను కలిసి సమస్యలు వివరిస్తున్నప్పటికీ, తానే స్వయంగా బస్తీలకు వెళ్లి ప్రజలను కలుసుకోవడం ద్వారా క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులు, ప్రజల అవసరాలు తెలుసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి వార్డులో, ప్రతి బస్తీలో పర్యటించి సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నామని వివరించారు.తాత్కాలిక ఉపశమనం కల్పించడమే కాకుండా, భవిష్యత్తులోనూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన శాశ్వత మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే శ్రీగణేష్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు ప్రెసిడెంట్ పెద్దల నరసింహ, కాంగ్రెస్ నాయకులు భాస్కర్ గౌడ్, నాగేందర్ యాదవ్, విక్కీ సాయి, లక్ష్మణ్ యాదవ్, యాదగిరి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తలకొండపల్లిలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

తలకొండపల్లి,నవంబర్ 19 (ప్రజాజ్యోతి) భారతరత్న ఇందిరా గాంధీ 109వ జయంతి వేడుకలు గురువారం తలకొండపల్లి మండల కేంద్రంతో పాటు,లింగరావుపల్లి మరియు వెల్జాల్ గ్రామాలలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని,భారతరత్న ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఆమె దేశానికి చేసిన సేవలను,దేశ అభివృద్ధికి,పేదల సంక్షేమానికి చేసిన కృషిని నాయకులు ఈ సందర్భంగా స్మరించుకున్నారు.అనంతరం మండల అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...ఇందిరా గాంధీ చూపిన ధైర్యం,నాయకత్వ పటిమ,దేశభక్తి నేటి యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.దేశ ఐక్యత,సమగ్రత కోసం ఆమె చేసిన త్యాగం ఎప్పటికీ మరువలేమని,పేదల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు,బ్యాంకుల జాతీయీకరణ, హరిత విప్లవం,గరీబీ హఠావో నినాదంతో పేదరిక నిర్మూలనకు చేసిన కృషి వంటి నిర్ణయాలు దేశాన్ని ముందుకు తీసుకెళ్లాయని పేర్కొన్నారు.మహిళా సాధికారతకు,దేశ రక్షణకు,అంతరిక్ష, శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధికి ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు.ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజాసేవలో కొనసాగుతుందని,ప్రతి కార్యకర్త ఇందిరా గాంధీ చూపిన మార్గంలో నడుస్తూ పేదలకు అండగా నిలవాలని మండల అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం,మండల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రముఖులు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ నాయకులు దోమ మోహన్ రెడ్డి,ఏఎంసీ డైరెక్టర్లు మిట్టపల్లి అంజయ్య గుప్తా,సి.వెంకట్ రెడ్డి,అజీమ్,సీనియర్ నాయకులు మిన్నాల దేవిడ్,మాజీ సర్పంచ్ బండి రఘుపతి,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ,సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్,పబ్బతి వెంకటయ్య,చెన్నకేశవులు,మాజీ ఉపసర్పంచ్ లు బి.నర్సింలు,అజీజ్ వార్డు సభ్యులు సురేందర్ రెడ్డి,శేఖర్, భాగ్య చెన్నయ్య,లక్ష్మిదేవి,వెంకటయ్య, మాజీ వార్డు సభ్యులు భాస్కర్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,రాములు, ఎల్లయ్య, యాదయ్య, సైదులు,రాఘవేందర్,రాజేందర్ రమేష్, సంజీవ, సత్యయ్య, రాములు,ఎండి ఆరిఫ్,వద్దే రాజు,శ్రీను,నరేష్,గణేష్,పులిజాల విష్ణు,చింత కాయల లక్ష్మణ్,బి.రవి కుమార్,ఏ.కృష్ణయ్య గౌడ్ నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చేతుల మీదుగా నేడు
పడకల్ లో ఇందిరమ్మ బీమా పథకం ప్రారంభం

ప్రతి కుటుంబానికి భరోసాగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా
తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి

తలకొండపల్లి, నవంబర్ 19 (ప్రజాజ్యోతి) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో భాగంగా,జిల్లా కలెక్టర్ మరియు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఆదేశాల మేరకు ప్రతి మండలంలో ఒక గ్రామ పంచాయతీని పైలట్ గ్రామంగా ఎంపిక చేయడం జరిగిందని తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇందులో భాగంగా తలకొండపల్లి మండలంలోని పడకల్ గ్రామ పంచాయతీని పైలట్ గ్రామంగా ఎంపిక చేశారని ఆయన తెలిపారు.నేడు అనగా 20.11.2026 శుక్రవారం ఉదయం 10:00 గంటలకు పడకల్ గ్రామ పంచాయతీలో పథకం ప్రారంభోత్సవం మరియు ప్రత్యేక నమోదు శిబిరం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి మండలంలోని సర్పంచులందరూ,పథక పర్యవేక్షక అధికారులు,పంచాయతీ కార్యదర్శులు మరియు మండల స్థాయి అధికారులందరూ విధిగా హాజరుకావాలని,అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాసు శ్రీనివాస్ రెడ్డి కోరారు.



ఇందిరాగాంధీ ఆశయాలు, ధైర్యసాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం



.ఉక్కు మహిళ సేవలు, త్యాగాలు దేశ చరిత్రలో చిరస్మరణీయం: ఎమ్మెల్యే శ్రీగణేష్

బోయిన్ పల్లి, నవంబర్ 19.(ప్రజా జ్యోతి): భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరాగాంధీ ఆశయాలు, ధైర్యసాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. ఇందిరాగాంధీ 109వ జయంతిని పురస్కరించుకుని గురువారం సికింద్రాబాద్‌లోని జూబ్లీ బస్ స్టేషన్ వద్ద నిర్వహించిన జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ మహిళలకు సమాజంలో తగిన గుర్తింపు, ప్రాతినిధ్యం లేని రోజుల్లోనే దేశ ప్రధానమంత్రి స్థాయికి ఎదిగిన గొప్ప నాయకురాలు ఇందిరాగాంధీ అని కొనియాడారు. ప్రపంచ అగ్రరాజ్యాలను సైతం ధైర్యంగా ఎదుర్కొని అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ ప్రతిష్ఠను ఇనుమడింపజేశారని పేర్కొన్నారు. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు వెనుకడుగు వేయకుండా కీలక నిర్ణయాలు తీసుకున్నారని, పేదల అభ్యున్నతి కోసం అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు.మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ స్ఫూర్తితో చిన్నతనం నుంచే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న ఇందిరాగాంధీ, కేవలం 12 ఏళ్ల వయసులోనే బాలలతో కలిసి 'వానరసేన'ను ఏర్పాటు చేసి ఉద్యమానికి తన వంతు సేవలందించారని తెలిపారు. ప్రధానమంత్రిగా 'గరీబీ హఠావో' నినాదంతో పేదరిక నిర్మూలనకు కృషి చేశారని, 14 ప్రైవేట్ బ్యాంకులను జాతీయీకరించి బ్యాంకింగ్ సేవలను పేదలు, రైతులు, గ్రామీణ ప్రజలకు చేరువ చేశారని వివరించారు.జవహర్‌లాల్ నెహ్రూ అనంతరం దేశానికి సుదీర్ఘకాలం ప్రధానమంత్రిగా సేవలందించిన నాయకురాలిగా ఇందిరాగాంధీ చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. ఆమె తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలు, దేశాభివృద్ధికి చేసిన సేవలు, త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు.ఇందిరాగాంధీ ఆశయాలను కొనసాగిస్తూ పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడమే ఆమెకు అందించే నిజమైన నివాళి అని ఎమ్మెల్యే శ్రీగణేష్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డును ఆనుకుని అక్రమ నిర్మాణాలు.. క్షేత్రస్థాయిలో పరిశీలించిన మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్

ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే సహించేది లేదు.. అధికారుల దృష్టికి సమస్య



బోయిన్‌పల్లి, నవంబర్ 19 (ప్రజా జ్యోతి): ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ పరిధిలోని శివ ఎన్‌క్లేవ్‌లో రోడ్డును ఆనుకుని అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారంటూ స్థానికులు ఫిర్యాదు చేయడంతో మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ స్పందించారు. వెంటనే సంబంధిత ప్రాంతానికి వెళ్లి నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి సమస్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. రహదారులను ఆక్రమిస్తూ లేదా రాకపోకలకు ఆటంకం కలిగించే విధంగా నిర్మాణాలు చేపడితే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు.అనంతరం ముద్దం నర్సింహ యాదవ్ మాట్లాడుతూ రహదారులకు ఆటంకం కలిగించే నిర్మాణాల విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకునేలా సూచిస్తామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, స్థానికుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

వెల్జాల్ లో మురళీధర్ గౌడ్ కుటుంబానికి గౌడ సంఘం ఆర్థిక సాయం



తలకొండపల్లి,నవంబర్ 19 (ప్రజాజ్యోతి) తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామానికి చెందిన ఆయిల్ మురళీధర్ గౌడ్ అకాల మరణాన్ని చింతిస్తూ వెల్జాల్ గ్రామ గౌడ సంఘం సభ్యులు మురళీధర్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.మురళీధర్ గౌడ్ మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులను ఓదార్చి,వారికి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా వెల్జాల్ గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు రూ.10,000 రూపాయలను ఆర్థిక సాయంగా అందించడం జరిగింది.కష్టకాలంలో కుటుంబానికి సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,అవసరమైన ప్రతి సహాయం చేస్తామని సంఘం సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు ఎ.అంజయ్య గౌడ్,ఎ.సత్యనారాయణ గౌడ్,ఎ.మల్లేష్ గౌడ్,ఎ.యుగంధర్ గౌడ్,ఎ.కిరణ్ కుమార్ గౌడ్,ఎ.ప్రసాద్ గౌడ్,ఎ.అవినాష్ గౌడ్,ఎ.శ్రీశైలం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వ పాలన

కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హన్మంత్ రెడ్డి

ఆరుట్లలో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

ఇబ్రహీంపట్నం నవంబర్ 19 ప్రజాజ్యోతి: భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రజా ప్రభుత్వం పాలన నడుస్తుందని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హన్మంత్ రెడ్డి అన్నారు. గురువారం రోజున ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆరుట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకం బాలరాజు ఆధ్వర్యంలో ఆరుట్ల గ్రామంలోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లడుతూ... దేశ సమగ్రత, సమైక్యత, అభివృద్ధి కోసం ఇందిరాగాంధీ విశేష కృషి చేశారని కొనియాడారు. ఆమె హయాంలో నిర్మించిన ప్రాజెక్టులు, కాలువల వ్యవస్థతో వ్యవసాయ రంగం అభివృద్ధి చెందిందన్నారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని అమలు చేయడం పేద, మధ్యతరగతి



కుటుంబాలకు ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు. పేదలకు సొంత ఇళ్లు కల్పించడం, మహిళలకు ఆర్థిక స్వావలంబన అందించడం, బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలు చేర్చడం వంటి లక్ష్యాలతో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ పేరుతో పలు పథకాలు ఆమె ఆశయాలకు ప్రతిరూపంగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి బైరిక రమాకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్లు చీమల జంగయ్య యాదవ్, అనంగల్ల యాదయ్య, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి సలాం, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి, వార్డు మెంబర్లు ఎండి ఇమ్రాన్, అనంగల్ల జగన్నాదం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కావలి బుగ్గరాములు, గుడిమల్ల చంద్రయ్య, మార సురేష్, మానిపాటి వెంకటేష్, ఆరుట్ల సోషల్ మీడియా ఇంచార్జి దూసరి రాజు, సుంకరి దానయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం

ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గూడూర్ లో భారీ గజమాలతో స్వాగతం పలికిన

సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా ప్రజల మధ్యే ఎమ్మెల్యే..పల్లెల ప్రగతి లక్ష్యంగా వీర్లపల్లి శంకర్

ఇందిరమ్మ ఇళ్లకు ప్రోసిడింగ్లు,చేయూత పింఛన్లు,సిసి రోడ్లు,అండర్ డ్రైనేజ్ పనులు,డ్వాక్రా భవనాలు ప్రారంభం







కొత్తూరు నవంబర్ 19 (ప్రజా జ్యోతి) కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేద మధ్యతరగతి ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తుందని షాద్ న గర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామంలో సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు భారీ గజమాలతో స్వాగతం పలికారు. అలాగే మండలంలోని తీగాపూర్, మల్లాపూర్, మల్లాపూర్ తాండ, మక్తగూడ గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన చేయూత పింఛన్లు,ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్లు వివిధ గ్రామాల సర్పంచ్లతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని తెలిపారు.గ్రామాల్లో సీసీ రోడ్లు, భూగర్భ మురుగునీటి కాలువలు,మహిళా సమాఖ్య భవనాలు,నిర్మిస్తూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడంతో పాటు గ్రామాల సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుంధతి,మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్లు అంబటి ప్రభాకర్,చంద్రపాల్ రెడ్డి,పసుల బుచ్చయ్య, సర్పంచులు చిట్టెడి నరసింహారెడ్డి,మీనాక్షి దశరథ్ నాయక్,బోకుల శ్రీరాములు, ఎర్రోళ్ల జగన్,గబ్రు చౌహాన్, బాసు నాయక్,గోవింద్ నాయక్,అశోక్,శాంతి విష్ణు నాయక్,సుమిత్ర మల్లారెడ్డి, మాజీ సర్పంచులు రాందాస్ నాయక్, సుజాత శ్రీను నాయక్,చిర్ర సాయిలు, మాజీ మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి,ఉప సర్పంచులు రాజు,మీసాల ఆరోగ్యం, రాములు గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్ధార్థ రెడ్డి,దయ్యాల మల్లేష్, పద్మారావు,బోకుల రాజు, చిలకమర్రి నరసింహ,మోడీ దర్శన్,దయ్యాల శ్రీను,బీటెక్ రాందాస్ నాయక్,శంకర్ నాయక్,శ్రీను నాయక్,వివిధ గ్రామాల సెక్రటరీలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


ఇందిరమ్మ సేవలు చిరస్మరణీయం!

దేశాభివృద్ధికి ఆమె తీసుకున్న నిర్ణయాలు చారిత్రాత్మకం

ఎమ్మెల్యే కాలే యాదయ్య

జయంతి వేడుకల్లో నివాళులర్పించిన ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల నవంబర్ 19(ప్రజా జ్యోతి): భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా గురువారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు బి. శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె విగ్రహానికి ఎమ్మెల్యే కాలే యాదయ్య మున్సిపల్ చైర్ పర్సన్ సమత వెంకట్ రెడ్డితో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రధానిగా ఇందిరాగాంధీ ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని గుర్తుచేశారు. పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేశారని కొనియాడారు. దేశంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో



భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం ఆమె చేసిన సేవలు భావితరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. ఇందిరాగాంధీ ఆశయాలను కొనసాగిస్తూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజాసేవలో ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దేశ ప్రజల సంక్షేమం కోసం ఆమె చేసిన కృషిని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ కౌన్సిలర్ బండారి శైలజ ఆగిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, నాగర్ గూడ సర్పంచ్ మహేందర్ గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎర్ర మల్లేష్, అధికార ప్రతినిధి కరికే మల్లేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కార్తీక్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శివకుమార్ రెడ్డి, మైనార్టీ అధ్యక్షులు అజీమ్, మైనార్టీ ఉపాధ్యక్షుడు నజీముద్దీన్, తాజుద్దీన్, ఎన్ఎస్యూఐ మండల అధ్యక్షుడు సమీర్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

దేశానికి ఇందిరా గాంధీ చేసిన సేవలు మరువలేనివి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి

కొత్తూరు లో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

హాజరైన మాజీ ఎంపీపీ జాండగూడెం వేణుగోపాల్ గౌడ్

కొత్తూరు నవంబర్ 19 (ప్రజా జ్యోతి) భారత మాజీ ప్రధాని,ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి కొనియాడారు.ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని కొత్తూరు మున్సిపాలిటీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి,మాజీ ఎంపీపీ జాండగూడెం వేణుగోపాల్ గౌడ్ హాజరై పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఇందిరా గాంధీ ధైర్యసాహసాలు,దృఢమైన నాయకత్వం దేశ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించాయని వారు అన్నారు.బ్యాంకుల జాతీయీకరణ,హరిత విప్లవానికి ప్రోత్సాహం,పేదరిక నిర్మూలన లక్ష్యంగా చేపట్టిన కార్యక్రమాలు దేశ ఆర్థిక, సామాజిక రంగాలపై చెరగని ముద్ర వేశాయని వారు గుర్తుచేశారు.దేశ ఐక్యత, సమగ్రత కోసం ఆమె చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జగన్,షాద్ నగర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇందురి శ్రీనివాస్,చిలకమర్రి నరసింహ,పీర్లగూడెం మహేష్ గౌడ్,గోవింద్ నాయక్,ఎమ్మే శ్రీశైలం,చింత సాయి తేజేశ్వర్, ఆంజనేయులు గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి,నరసింహ గౌడ్,కృష్ణ,బాసు నాయక్, హస్సన్,తుప్పర బాలరాజు, జానిగే శివ, పెంటయ్య యాదవ్, కొండారెడ్డి సుమన్, చిలకమర్రి రాజు, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



సొంత నిధులతో చెత్త తొలగింపు.. ఖాళీ స్థలానికి ఫెన్సింగ్!

కాలనీవాసుల సమస్యకు స్పందించిన మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్





బోయిన్పల్లి, నవంబర్ 19.(ప్రజా జ్యోతి): కాలనీల్లో పారిశుధ్య సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని నిరూపిస్తూ ఓల్డ్ బోయిన్పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ తన సొంత నిధులతో చెత్త తొలగింపు పనులు చేపట్టారు. హస్మత్పేట్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్లో సుబ్బారెడ్డి బిల్డింగ్ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో పెద్దఎత్తున చెత్త పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యపై పలుమార్లు ఎం ఎం సి అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేకపోవడంతో కాలనీవాసులు మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ను ఆశ్రయించారు. వారి ఫిర్యాదుపై వెంటనే స్పందించిన ఆయన జేసీబీ సహాయంతో తన సొంత ఖర్చులతో దగ్గరుండి చెత్తను పూర్తిగా తొలగింపజేశారు. తిరిగి ఆ స్థలంలో చెత్త వేయకుండా ఫెన్సింగ్ కూడా ఏర్పాటు చేయించారు.అనంతరం కాలనీలో పర్యటించి డ్రైనేజీ, వీధి దీపాలు తదితర సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ తమ సమస్యను గుర్తించి, సొంత నిధులతో చెత్తను తొలగించడంతో పాటు భవిష్యత్తులో చెత్త పేరుకుపోకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేసిన ముద్దం నర్సింహ యాదవ్కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్, సెక్రటరీ హరినాథ్, శ్రీనివాస్ రెడ్డి, మక్కాల సత్యనారాయణ, బాలరాజు, ఫిరోజ్, ఐలేష్, సంపత్, నర్సింహ, నరేష్, సుబ్బారెడ్డి బిల్డింగ్ రాజు, నాగేష్, భూమేష్, రాములన్న, కాలనీవాసులు, మహిళలు పాల్గొన్నారు.

పుట్టినరోజు వేడుకల్లో.. గొప్ప మనసు!

ఇద్దరు చిన్నారుల చదువులకు రూ.25 వేల సాయం

కేక్ కటింగ్కే పరిమితం కాకుండా సేవా కార్యక్రమం



చేవెళ్ల నవంబర్ 19(ప్రజా జ్యోతి): పుట్టినరోజు అంటే కేక్ కటింగ్లు.. విందులు.. వినోదాలు.. కానీ ఆయన మాత్రం తన పుట్టినరోజును ఇద్దరు చిన్నారుల భవిష్యత్తుకు బాటలు వేసేలా జరుపుకున్నారు. వేడుకల ఆడంబరాలకు దూరంగా సేవా మార్గాన్ని ఎంచుకుని తన మంచి మనసును చాటుకున్నారు. చేవెళ్ల మున్సిపాలిటీకి చెందిన అవుసుల ప్రవీణ్ చారి గురువారం తన పుట్టినరోజు సందర్భంగా ఇద్దరు చిన్నారుల చదువులకు ఆర్థిక చేయూత అందించారు. చేవెళ్లకు చెందిన దివంగత విశ్వనాథ చారి కుమార్తెలు సహస్ర, మన్విత విద్యాభ్యాసం కోసం రూ.25 వేల నగదును అందజేశారు. అంతేకాకుండా వారికి స్కూల్ బ్యాగులను కూడా పంపిణీ చేశారు. పుట్టినరోజు సంబరాలను ఓ సేవా కార్యక్రమంగా మలుచుకుని చిన్నారుల చదువులకు అండగా నిలవడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రవీణ్ చారి సేవా భావాన్ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపాలిటీ 11వ వార్డు కౌన్సిలర్ పైండ్ల మధుసుధన్ రెడ్డి, సీనియర్ పాత్రికేయులు వి. శ్రీనివాసచారి, ఆలంపల్లి రాజశేఖర్ రెడ్డి, జూకన్నగారి శ్రీనివాస్ రెడ్డి, వడ్ల శ్రీనివాసచారి, అడ్వొకేట్ దేవర గౌతంరెడ్డి, మహమ్మద్ ఖలీం తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డ పెళ్లికి అండగా.. కౌన్సిలర్ శైలజ చేయూత!

ఎన్నికల హామీ మేరకు రూ.25 వేల ఆర్థిక సాయం



చేవెళ్ల నవంబర్ 19 (ప్రజా జ్యోతి): ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ఓ నిరుపేద కుటుంబానికి 15వ వార్డు కౌన్సిలర్ బండారు శైలజ ఆగిరెడ్డి అండగా నిలిచారు. పేదింటి ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక చేయూత అందించి తన మాటను నిలబెట్టుకున్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డుకు చెందిన గుడిసె పెంటయ్య కుమార్తె వివాహ ఖర్చుల నిమిత్తం రూ.25 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మున్సిపల్ చైర్పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ రాముగౌడ్, కౌన్సిలర్లు మంగలి కళ్యాణి యాదగిరి, నర్సింలు, కృష్ణనాయక్, నాయకులు రవీందర్ రెడ్డి తదితరులతో కలిసి పెంటయ్య కుటుంబానికి నగదును అందజేశారు. కుమార్తె వివాహ సమయంలో అందిన ఈ ఆర్థిక సాయం కుటుంబానికి కొంత ఊరటనిచ్చింది. ఇచ్చిన మాట ప్రకారం ఆర్థిక చేయూత అందించిన కౌన్సిలర్ శైలజకు పెంటయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం ప్రిన్సిపల్ మంజుల వేమారెడ్డి



నందిగామ నవంబర్ 19 ప్రజాజ్యోతి సమాజంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు జ్ఞానాన్ని నైపుణ్యాలను మంచి విలువలను నేర్పించి వారి భవిష్యత్తులను తీర్చిదిద్ది గురువుగా లేదా ఉపాధ్యాయులు సమాజంలో విద్యను అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమైందని వెంకటేశ్వర హై స్కూల్ ప్రిన్సిపల్ మంజుల హేమారెడ్డి అన్నారు కొత్తూరు మండల పరిధిలోని ఇమ్ముల్ నర్వ గ్రామంలో వెంకటేశ్వర హైస్కూల్లో ప్రాథమిక విద్యను అభ్యసించి జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన లక్ష్మీప్రసాదను పాఠశాలలో శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు కార్యక్రమాలు ఎంఈఓ వెంకట్రామిరెడ్డి ఉపసర్పంచ్ సిరాజ్ రవికుమార్ వెంకటేష్ డైరెక్టర్ రాకేష్ రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

ఇందిరమ్మ సేవలు.. దేశానికి స్ఫూర్తి!

దేశ ఐక్యతకు ఆమె చేసిన కృషి చిరస్మరణీయం

చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామెన భీమ్ భరత్

చేవెళ్లలో ఘనంగా జయంతి వేడుకలు

చేవెళ్ల, నవంబర్ 19(ప్రజా జ్యోతి):దేశ ఐక్యత, సమగ్రత కోసం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీంభరత్ అన్నారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా గురువారం చేవెళ్లలోని షాబాద్ చౌరస్తాలో ఆమె విగ్రహానికి కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భీంభరత్ మాట్లాడుతూ.. దేశ తొలి మహిళా ప్రధానిగా ఇందిరాగాంధీ అందించిన సేవలు, దేశాభివృద్ధికి చేసిన కృషి భావితరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. ప్రజాసేవకు అంకితమైన ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్ రెడ్డి, రావులపల్లి సర్పంచ్ రామచంద్రయ్య, గొల్లగూడెం సర్పంచ్ చెవుల నర్సింలు, మాజీ సర్పంచులు రమేష్ గౌడ్, మల్లేష్ యాదవ్, సీనియర్ నాయకులు బాగిరెడ్డి, బండారి వెంకట్ రెడ్డి, ఎదిరే చంద్రయ్య, డీసీసీ ఉపాధ్యక్షులు రాములు, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ గంగి యాదయ్య, ఎర్ర గోపాల్, యాదిరెడ్డి, రాజు గౌడ్, ఊరెళ్ల యాదయ్య, గుండాల రాములు, మహమ్మద్ ఖాజ, డీసీసీ కార్యదర్శి మాణిక్యం, నియోజకవర్గ మైనార్టీ సెల్ చైర్మన్ మహమ్మద్ చాన్ పాషా, ఎస్సీ సెల్ చైర్మన్ బి. సుశాంత్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, ఇబ్రహీంపల్లి మాజీ వార్డు సభ్యుడు రవీందర్ గౌడ్, బి. యాదయ్య, బీర్ల మల్లేష్, వినోద్ గౌడ్, సీతారామరెడ్డి, బండారి టిల్లు, చేవెళ్ల మున్సిపల్ మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అజీమ్, ఉపాధ్యక్షులు నజీముద్దీన్, షరీఫ్ ఖాన్, రఫీక్ షా, తాజుద్దీన్, జావిద్, బషీర్, సలీం, ఖదీర్, షాబుద్దీన్, సమీర్, లయాక్ తదితరులు పాల్గొన్నారు.



బండారి రాజిరెడ్డి ఎలివేటెడ్ కారిడార్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, నవంబర్ 19 (ప్రజాజ్యోతి): కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ని కలిసి వినతిపత్రం అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఏళ్ల తరబడి పనులు బండారి రాజిరెడ్డి ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులను (ఉప్పల్ నుండి నారపల్లి)త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ని కోరారు.ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉండటంతో నిత్యం వేలాది మంది వాహనదారులు, ఉద్యోగులు, విద్యార్థులు, సాధారణ ప్రజలు తీవ్ర ట్రాఫిక్ సమస్యలను ఎదుర్కొంటున్నారని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ఈ ప్రాజెక్టు జాప్యం కారణంగా ఉప్పల్ పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా రద్దీ సమయాల్లో గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకోవాల్సిన పరిస్థితి నెలకొందని వివరించారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి అవసరమైన చర్యలు చేపట్టి ఎలివేటెడ్ కారిడార్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



వినతిపత్రం అందజేశారు.

ఉక్కు మహిళ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జి వి జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి,నవంబర్ 19 (ప్రజాజ్యోతి): భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, భారతరత్న, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఆమెకు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాదాపూర్ డివిజన్ పరిధిలోని శిల్పారామం ఎదురుగా ఉన్న ఇందిరా గాంధీ విగ్రహం వద్ద డివిజన్ అధ్యక్షులు నగేష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి స్మారక కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ గారితో కలిసి మియాపూర్ కాంగ్రెస్ నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...దేశ సమగ్రత, సార్వభౌమత్వం, ప్రజాసంక్షేమం పట్ల అచంచలమైన నిబద్ధతతో భారత రాజకీయ చరిత్రలో చెరగని ముద్ర వేసిన మహానేత ఇందిరా గాంధీ గారని కొనియాడారు.ఆమె ధైర్యసాహసాలు, దూరదృష్టితో కూడిన నాయకత్వం, దేశం పట్ల అంకితభావం, ప్రజాసేవ పట్ల నిబద్ధత తరతరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. భారత ప్రధానమంత్రిగా ఆమె అందించిన విశిష్ట సేవలు, 1971లో బంగ్లాదేశ్ విమోచన సమయంలో ప్రదర్శించిన దృఢమైన నాయకత్వం,బ్యాంకుల జాతీయీకరణ, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రోత్సాహం, పేదల సంక్షేమం కోసం చేపట్టిన పలు కీలక కార్యక్రమాలు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని గుర్తుచేశారు. దేశ ప్రయోజనాలను అత్యున్నతంగా భావించి, అంతర్జాతీయ వేదికపై భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో ఆమె కీలక పాత్ర పోషించారని అన్నారు.మహిళా సాధికారత, పేదలు,రైతులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆమె అందించిన ప్రాధాన్యతను నాయకులు ప్రత్యేకంగా గుర్తుచేశారు. దేశ అత్యున్నత పదవిని అధిరోహించిన తొలి మహిళా ప్రధానమంత్రిగా, ప్రపంచ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన ఇందిరా గాంధీ జీవితం నేటి మహిళలకు, యువతకు గొప్ప స్ఫూర్తిదాయకమని అన్నారు. తెలంగాణలో పేదల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాసంక్షేమం, సామాజిక న్యాయం, పేదల అభ్యున్నతికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.

కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు..

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి, నియోజకవర్గ నాయకులు సయ్యద్ గౌస్,వీరేందర్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి,కనకమామిడి నరేందర్ గౌడ్,సేవాదళ్ అధ్యక్షులు నర్సింగ్ రావు,గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు భరత్ గౌడ్,మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు నగేష్ నాయక్,భాష్పక యాదగిరి,కావూరి ప్రసాద్,కట్ట శేఖర్ రెడ్డి,



రవీందర్ రెడ్డి,శివ కుమార్,రాజేష్, శ్రీ ప్రసాద్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీహరి,శంకర్ గౌడ్, వెంకటేష్, జగన్,బ్రహ్మానంద రెడ్డి, స్వామి, చెన్నై సాగర్, సురేష్ సాగర్,సందీప్ రెడ్డి,గోపాల్ నాయక్, సామ్రాట్, సంతోష్, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్పన ఏకాంత్ గౌడ్,శ్రీజ రెడ్డి,శశిరేఖ,అనిత్ గౌడ్,జయ, శాంత, నాజియా, రిజ్వాన్, రమేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీను నాయక్, సంజయ్, ఎన్ఎస్ యుఐ నాయకులు చంద్రమౌళి, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రోటోల్యాబ్స్ ప్రెసిడెంట్ సీఈఓ సురేష్ కృష్ణ ఇంజనీరింగ్ హబ్ ప్రారంభం

డిజిటల్ తయారీ, ఏఐ ఆవిష్కరణలకు సరికొత్త వేదిక

శేరిలింగంపల్లి,నవంబర్ 19 (ప్రజాజ్యోతి): డిజిటల్ తయారీ రంగంలో ప్రపంచంలో అగ్రగామి ప్రోటోల్యాబ్స్ నగరంలో ఏర్పాటు చేసిన గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ను ఆ సంస్థ ప్రెసిడెంట్, సీఈఓ సురేష్ కృష్ణ ప్రారంభించారు. భారతదేశంలో మొట్టమొదటి శాశ్వత ఇంజనీరింగ్ కేంద్రం పూర్తి స్థాయి కార్యకలాపాలు మొదలుపెట్టింది.ఈ ఏడాది ప్రారంభంలో ప్రకటించిన ప్రణాళిక దశ నుంచి ఈ కేంద్రం పూర్తి స్థాయి కార్యకలాపాల్లోకి అడుగుపెట్టింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆధునిక సాంకేతికత తదుపరి తరం డిజిటల్ తయారీ రంగాన్ని ముందుకు నడిపిస్తోందన్నారు.ఇక్కడ ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,మానవ ఇంజనీరింగ్ నైపుణ్యంతో కలిసి పని చేస్తాయన్నారు. ఈ కలయిక అభివృద్ధిని మొదటి నుంచి చివరి వరకు వేగవంతం చేయడానికి వీలు కల్పిస్తుందన్నారు. హైదరాబాద్‌లోని బలమైన సాంకేతిక వాతావరణానికి సరిపోయే అసాధారణ ఇంజనీరింగ్ ప్రతిభను భారతదేశం మాకు అందిస్తోందన్నారు.అమెరికా,యూరప్‌లోని మా బృందాల భాగస్వామ్యంతో భారత్ జీసీసీ సాఫ్ట్‌వేర్ వేగంతో ఆవిష్కరణలు చేసే ప్రోటోల్యాబ్స్ సామర్థ్యాన్ని బలోపేతం చేస్తోందన్నారు.ఉత్పత్తి ప్రయాణంలో అడ్డంకులను తొలగిస్తుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న వినియోగదారులకు మరింత విలువను సృష్టిస్తుందని తెలిపారు.దవృద్ధిని పెంచే భవిష్యత్తు సాంకేతికతలలో కూడా ప్రోటోల్యాబ్స్ పెట్టుబడులు పెడుతోందన్నారు. ముఖ్యంగా ఇంటెలిజెంట్ మెషీన్లు, కోబోట్లు, విజన్ సిస్టమ్‌లు, సెన్సార్ల వంటి ఏఐ ఆధారిత హార్డ్‌వేర్ ద్వారా కంపెనీ తయారీ రంగ డిజిటలైజేషన్‌ను ముందుకు తీసుకెళ్తోందన్నారు. కోబోట్ల వంటి ఫిజికల్ ఏఐ ద్వారా పర్యవేక్షణ, నాణ్యత నియంత్రణను మెరుగుపరుస్తూ.. తద్వారా భారీ స్థాయిలో కార్యాచరణ ప్రయోజనాలను సాధించడంతో పాటు కొత్త వినియోగ అవకాశాలకు బాటలు వేస్తోందన్నారు. అమెరికా,యూరప్‌లోని బృందాలతో పాటు కంపెనీ ఉత్పత్తి అభివృద్ధి, డిజిటల్ తయారీ విభాగాలలో ఇంజనీర్లు నేరుగా భాగస్వాములవుతూ ఈ కేంద్రం ప్రోటోల్యాబ్స్ గ్లోబల్ సంస్థలో ఒక అంతర్భాగంగా పని చేస్తోందన్నారు.ఈ ప్రాజెక్టును మొదటిసారి ప్రకటించినప్పుడు కంపెనీ పేర్కొన్న 200 నుంచి 300 ఇంజనీరింగ్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ వేగంగా కొనసాగుతోందన్నారు.హైదరాబాద్ బృందం సాంకేతిక పురోగతి, ఇంజనీరింగ్, మానవ వనరుల సంబంధిత బాధ్యతలను నిర్వర్తించనుందని పేర్కొన్నారు.ప్రోటోల్యాబ్స్ నాలుగు వ్యూహాత్మక ప్రాధాన్యతలను అనుసరిస్తున్న తరుణంలో ఈ జీసీసీ ప్రారంభమైందన్నారు. వాటిలో వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరచడం,ఆవిష్కరణలను వేగవంతం చేయడం, ఉత్పత్తిని విస్తరించడం, కార్యాచరణ సామర్థ్యాన్ని పెంచడం ఉన్నాయన్నారు.మిన్నెసోటాలోని మిన్నియాపాలిస్ కేంద్రంగా పని చేస్తున్న ఈ కంపెనీ ఏరోస్పేస్ నుంచి వైద్య, కంప్యూటర్ ఎలక్ట్రానిక్స్ రంగాల వరకు ఉన్న బ్లూ ఆరిజిన్, మెడ్‌ట్రానిక్, సోనోస్ వంటి వినియోగదారుల కోసం ప్రొడక్ట్ లైఫ్ సైకిల్ ను సులభతరం చేసే లక్ష్యంతో ఏఐ, ఆటోమేషన్,ఆధునిక తయారీ సాంకేతికతలలో పెట్టుబడులను కొనసాగిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రోటోల్యాబ్స్ ఇండియా జీసీసీ హెడ్ ఆశిష్ శర్మ మాట్లాడుతూ గ్లోబల్ సామర్థ్యాన్ని నిర్మించడమే మా లక్ష్యమన్నారు.హైదరాబాద్‌లోని మా బృందం తయారీ రంగ భవిష్యత్తును తీర్చిదిద్దే సవాళ్లపై పని చేస్తోందన్నారు. మా సాంకేతికత, ఇంజనీరింగ్, డిజిటల్ సామర్థ్యాలను ప్రోటోల్యాబ్స్ గ్లోబల్ కస్టమర్, ఉత్పత్తి వ్యవస్థకు అనుసంధానించడంలో వారి ఇంజనీరింగ్ నైపుణ్యం కీలక పాత్ర పోషిస్తుందన్నారు.ఈ కేంద్రం ఇప్పుడు పూర్తి స్థాయిలో ప్రారంభం కావడంతో ప్రోటోల్యాబ్స్ ప్రపంచ తయారీ విస్తరణలో భారతదేశం ఒక పెద్ద ముందడుగుగా నిలిచిందన్నారు. తయారీ రంగాన్ని మరింత డిజిటల్‌గా,అనుసంధానించబడినదిగా,వేగంగా స్పందించేదిగా మార్చడానికి తాము చేస్తున్న విస్తృత ప్రయత్నాలకు ఈ కొత్త అధ్యాయం అద్దం పడుతోందని తెలిపారు.



Mr. Suresh Krishna
President and CEO, Protolabs

బీరప్ప గడ్డ డివిజన్లో అభివృద్ధి పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ మదిరాజ్





ఉప్పల్,నవంబర్ 19 (ప్రజాజ్యోతి): బీరప్ప గడ్డ డివిజన్ లోని శ్రీ నగర్ కాలనీలో 1 కోటి 3 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న బాక్స్ డ్రైన్ పనులను పర్యవేక్షించిన మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఉమ్మడి చిలుకానగర్ డివిజన్లోని శ్రీనగర్ కాలనీలో 1 కోటి 3 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న బాక్స్ డ్రైన్ పనులను పర్యవేక్షించారు. అనంతరం గీతా ప్రవీణ్ కాంట్రాక్టర్ తో మాట్లాడుతూ బాక్స్ డ్రైన్ నిర్మాణ సమయంలో డ్రైన్ లెవెల్స్ సరిగ్గా ఉండేటట్టు సరి చూసుకోవాలని బీరప్ప గడ్డ వాటర్ ట్యాంకుల నుండి ఇరిగేషన్ నాలా వరకు వెళ్లే వర్షపు నీరు అంతా కూడా ఈ డ్రైన్ ద్వారానే వెళ్తుందని తెలుపుతూ , నిర్మాణ సమయంలో నాణ్యత ప్రమాణాలు తప్పకుండా పాటించాలని కాంట్రాక్టర్ కి ఆదేశించడం జరిగింది.నిర్మాణ సమయం లో కాలనీ ప్రజలకు ఇండ్ల నుంచి బయటికి వెళ్లడానికి ఇంటి లోపలికి వెళ్లడానికి ర్యాంప్ లు ఏర్పాట్లు చేయాలని, కాలనీ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు చేపడుతూ త్వరిత గతిన పనులు పూర్తి చేసి బాక్స్ డ్రైన్ అందుబాటులోకి తేవాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కాలనీ అధ్యక్షులు ఓం ప్రకాష్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి అంజన్న,ఉపేందర్ రెడ్డి మొదలగువారు పాల్గొన్నారు

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు రేపటి నుంచి

తొలిరోజు 12వ వార్డులో ప్రారంభం.. ---మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక ఏర్పాట్లు

ప్రజాజ్యోతి,అమనగల్లు, నవంబర్ 19:---తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం లబ్ధిదారుల నమోదు ప్రక్రియ ఆమనగల్ మున్సిపాలిటీలో శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. ఉదయం 10:45 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎస్. రాఘవేందర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

మున్సిపాలిటీ పరిధిలోని 15 వార్డుల్లో అర్హులైన కుటుంబాలకు విడతలవారీగా నమోదు ప్రక్రియ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా తొలిరోజు 12వ వార్డు ప్రజలకు నమోదు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

తీసుకురావాల్సిన పత్రాలు:-

బీమా పథకానికి నమోదు చేసుకునే కుటుంబ పెద్ద తమ రేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో పాటు మొబైల్ ఫోన్ నంబర్‌ను వెంట తీసుకురావాలని కమిషనర్ సూచించారు. ప్రస్తుతం రేషన్ కార్డు లేని అర్హులైన కుటుంబాలకు తదుపరి విడతలో నమోదు అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డుల అర్హులైన కుటుంబాలకు దశలవారీగా ఈ పథకం వర్తింపజేస్తామని, ప్రజలు తమ వార్డుకు సంబంధించిన నమోదు తేదీని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

ఎమ్మెల్యే రంగారెడ్డి సహకారంతో బుగ్గ జాతర ఏర్పాట్లు...

లక్షల రూపాయలతో ఆలయానికి మెరుగులు...

వచ్చే భక్తులకు సకల సౌకర్యాల కల్పన.!

ఆలయ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఇబ్రహీంపట్నం నవంబర్ 19 ప్రజాజ్యోతి: ఎమ్మెల్యే రంగారెడ్డి సహకారంతో బుగ్గరామలింగేశ్వర స్వామి ఆలయానికి మెరుగులు దిద్దుతూ ఏర్పాట్లు చేస్తున్నారు. మంచాల మండలం ఆరుట్ల గ్రామపంచాయతీ పరిధిలోని బుగ్గ రామలింగేశ్వర స్వామి బుగ్గ, ఈనెల 24 పౌర్ణమి నుండి ప్రారంభం కానున్న సందర్భంగా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో, బుగ్గజాతర ఏర్పాట్ల కోసం లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్డు, అతిథిగృహ నిర్మాణ పనులను, వాటర్ వర్క్స్ పనులను, మంచాల పిఎసిఎస్ చైర్మన్ వెదిరె హనుమంతురెడ్డి, బుగ్గరామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ అనంగల్ల యాదయ్య, ఆరుట్ల గ్రామ సర్పంచ్ శోభ కుమార్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెదిరె సికిందర్ రెడ్డి,పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. జిల్లా నలుమూలల నుంచి వచ్చే భక్తులకు అసౌచార్యాలు కలవకుండా పూర్తి ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఈ యొక్క జాతరకు స్థానిక ఎమ్మెల్యే పూర్తి సహకారం అందించడం అర్హనీయమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షులు కావాలి బుగ్గరాములు, చెన్నారెడ్డిగూడ మాజీ సర్పంచ్ చీమల జంగయ్య యాదవ్, గ్రామపంచాయతీ వార్డ్ సభ్యులు సజ్జిన్ ఇమ్రాన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మానిపాటి వెంకటేష్, పండాల శ్రీనివాస్ గౌడ్, నూకం శేఖర్, ప్రజాగళం భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ వర్సిటీ వీసీపై ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం

కుట్రదారులను బయటపెట్టాలని డిమాండ్

టీచర్స్ అసోసియేషన్, ఎస్సీ ఎస్టీ సెల్, ఉద్యోగ సంఘాల నేతలు





రాజేంద్రనగర్, నవంబర్ 19 (ప్రజా జ్యోతి) రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ పై వస్తున్న ఆరోపణలపై జరుగుతున్న పరిణామాలను తీవ్రంగా ఖండిస్తున్నామని యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ నేతలు తెలిపారు. వీసీపై ఆరోపణలు చేస్తున్న వారు ఈ అంశంపై రాష్ట్ర గవర్నర్, డీజీపీ మరియు ఇతర సంస్థలను సంప్రదించడం జరిగిందని, అదేవిధంగా వైస్ ఛాన్సలర్ కూడా ఈ కుట్రపూరిత ఆరోపణలపై స్వయంగా డీజీపీకి ఫిర్యాదు చేసి నిష్పాక్షిక విచారణ జరిపించి కుట్రదారులు ఎవరో బయటపెట్టాలని కోరడం జరిగిందని వారు తెలిపారు. ప్రభుత్వం స్పందించి ఐదుగురు సభ్యులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసి 15 రోజుల్లోగా నివేదిక సమర్పించాలని నిర్దేశించిందని తెలిపారు. అయినప్పటికీ కొన్ని శక్తులు కమిటీని ప్రభావితం చేసేందుకు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశాయని, అందులో భాగంగానే సదరు మహిళ నిరాహార దీక్ష చేసేలా పురిగొల్పుతున్నారని ఆరోపించారు. ఇటువంటి కుట్రలను అడ్డుకుంటామని, కుట్రదారులను బయటపెట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ తెలంగాణ అగ్రికల్చరల్ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శంకర్, యూనివర్సిటీ ఎస్సీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాజేశ్వర్ నాయక్, బోధనేతర ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ మరియు తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక అధ్యక్షుడు ఆర్.శ్రీనివాస్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రభుత్వం కమిటీకి నిర్దేశించిన 15 రోజుల గడువు పూర్తయ్యే వరకు అందరూ సంయమనం పాటించాలని, యూనివర్సిటీలో శాంతియుత వాతావరణం నెలకొల్పి విద్యార్థులకు చదువుకునేందుకు అనుకూల పరిస్థితులు కల్పించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యాపకులు అంజయ్య, రాజమణి, బోధనేతర సిబ్బంది భిక్షపతి, దశరథ్, శ్రీనివాస్, నిరుద్యోగుల సంఘం నేతలు ఏ.శ్రీనివాస్, కవిరాజ్, తెలంగాణ నిరుద్యోగుల సంఘం జేఏసీ చైర్మన్ మానవతారాయ్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీవాసులతో సమావేశం నిర్వహించిన పిఎసి చైర్మన్ గాంధీ





శేరిలింగంపల్లి,నవంబర్ 19 (ప్రజాజ్యోతి): మియాపూర్ సర్వే నంబర్ 100 భూములపై సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్, ఎంఏ నగర్, స్టాలిన్ నగర్ కాలనీలలో నివసిస్తున్న నివాసితులు ,కాలనీ వాసులతో తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి కాలనీలలో పర్యటించి,సమావేశం జరిపిన పిఎసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ.ఈ సందర్భంగా ప్రశాంత్ నగర్, ఎంఏ నగర్ , స్టాలిన్ నగర్ కాలనీ వాసులు మాట్లాడుతూ... ప్రశాంత్ నగర్, ఎంఏ నగర్, స్టాలిన్ నగర్ కాలనీ వాసులు మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా నివసిస్తున్నాం అని, సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో తీవ్ర ఆందోళనకు కు గురవడం జరిగినది అని, మా అందరి సమస్య ను మానవతా దృక్పథంతో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మా సమస్య ను పరిష్కరించి మాకు అండగా నిలవాలని పీఏసీ చైర్మన్ గాంధీ ని కోరడం జరిగినది. అదేవిదంగా మీ హయంలో మా కాలనీలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడం జరిగినది అని,రోడ్లు, డ్రైనేజీ, మంచి నీటి వసతులను కల్పించడం జరిగినది అని, మా బస్తీలను,కాలనీలను మీ ఆదర్శవంతమైన కాలనీలు గా తీర్చిదిద్దారు అని పీఏసీ చైర్మన్ గాంధీ కి మా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని కాలనీల వాసులు తెలియచేశారు.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ...న్యాయస్థానం తీర్పు ను గౌరవించాల్సిన బాధ్యత మన అందరి పై ఉందని, అమాయక కుటుంబాలకు న్యాయం జరిగేలా ప్రశాంత్ నగర్, ఎంఏ నగర్, స్టాలిన్ నగర్,కాలనీల వాసుల సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళతానని కలెక్టర్ దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని, ఎవరు ఆందోళన చెందవద్దు అని ,మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.రాజకీయ పార్టీలు పబ్బం గడుపుకోవడానికి కల్లబొల్లి మాటలు చెప్పి, లేని పోనీ అపోహలు సృష్టించి గందరగోళం సృష్టిస్తారు అని,ఎటువంటి వదంతులు నమ్మవద్దు అని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటూ మీ సమస్య పరిష్కారానికి నా వంతు కృషి చేస్తాను అని,ఎవరు అధైర్య పడకూడదు అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు, కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.

గగన్‌పహాడ్‌లో అప్పచెరువు భూమి కబ్జాకు యత్నం - అడ్డుకున్న గ్రామస్తులు

గగన్‌పహాడ్‌లో అప్పచెరువు భూమి కబ్జాకు యత్నం - అడ్డుకున్న గ్రామస్తులు

సర్వే నంబర్ 90 లో ఎఫ్‌టీఎల్ భూముల చుట్టు కంచె వేసే ప్రయత్నం

రెవెన్యూ, ఇరిగేషన్, హైడ్రా అధికారులు స్పందించాలని గ్రామస్తులు డిమాండ్





రాజేంద్రనగర్, నవంబర్ 19 (ప్రజా జ్యోతి) రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం గగన్‌పహాడ్ సర్వే నంబర్ 90లో ఉన్న అప్పచెరువు భూమిలో కబ్జాకు ప్రయత్నం జరగగా గ్రామస్తులు అడ్డుకున్నారు. అప్పచెరువు భూమి తమదేనంటూ నలుగురు వ్యక్తులతో పాటు ఒక ఇండస్ట్రీ యజమాని అక్కడికి వచ్చి కంచె వేసేందుకు ప్రయత్నించగా, విషయం తెలుసుకున్న గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకుని ఆ ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. చెరువు పరిధిలోని ఎఫ్‌టీఎల్ భూములను ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారనే అనుమానాలను గ్రామస్తులు వ్యక్తం చేశారు. సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ,హైడ్రా అధికారులు వెంటనే స్పందించి సమగ్ర సర్వే నిర్వహించి చెరువు హద్దులను అధికారికంగా నిర్ధారించాలని డిమాండ్ చేశారు. చెరువులు, ప్రభుత్వ భూములు వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఆక్రమణలకు గురికాకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామ ప్రజలందరూ ఐక్యంగా ఉండి చెరువుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శీలం తిరుపతిరెడ్డి, సూరెడ్డి వినయ్ రెడ్డి, లక్ష్మణ్, శివ, శీను, సాయికిరణ్, తోప్ మంజు తదితరులు గ్రామస్తులతో కలిసి పాల్గొన్నారు.

గచ్చిబౌలిలో ఘనంగా ప్రారంభమైన షేక్ క్రేజీ స్టోర్ - షేక్ లవర్స్ కు కొత్త అడ్డా

ఫుడ్ కోర్ట్ ను ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయి బాబా



శేరిలింగంపల్లి,నవంబర్ 19 (ప్రజాజ్యోతి): గచ్చిబౌలిలోని డిఎల్ఎఫ్ ఫుడ్ కోర్ట్ లో "షేక్ క్రేజీ నూతన స్టోర్ బుధవారం ఘనంగా ప్రారంభమైంది.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం ఎంతో ఉత్సాహభరిత వాతావరణంలో, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, స్థానిక ప్రముఖులు, షేక్ ప్రియుల సమక్షంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాసాని వీరేష్ తో కలిసి శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా హాజరై, మధ్యాహ్నం 3:00 గంటలకు రిబ్బన్ కట్ చేసి స్టోర్ ను అధికారికంగా ప్రారంభించారు.అనంతరం స్టోర్ ను సందర్శించిన సాయిబాబా,నిర్వాహకులను అభినందిస్తూ,గచ్చిబౌలి వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో యువతకు నచ్చే విధంగా,నాణ్యతతో కూడిన ఇలాంటి స్టోర్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది. షేక్ క్రేజీ మరిన్ని విజయాలు సాధించాలని, ప్రజల ఆదరణ పొందాలని కోరుకుంటున్నాను అని శుభాకాంక్షలు తెలిపారు.ఈ ప్రారంభోత్సవంలో నిర్వాహకులు రాధిక,రమేష్ గౌడ్ తదితరులు పాల్గొని, అతిథులను సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ... గచ్చిబౌలి వాసులకు బెస్ట్ క్వాలిటీ, ఫ్రెష్ ఇంగ్రీడియంట్స్ తో తయారు చేసిన టేస్టీ షేక్స్ ను అందించాలనే ఉద్దేశంతో షేక్ క్రేజీని ప్రారంభించాము.చాక్లెట్, ఓరియో,కిట్ క్యాట్, ఫ్రూట్ షేక్స్, థిక్ షేక్స్, కోల్డ్ కాఫీ వంటి ఎన్నో వెరైటీ ఫ్లేవర్స్ ఇక్కడ అందుబాటులో ఉంటాయి. ఫ్యామిలీతో, ఫ్రెండ్స్ తో వచ్చి హ్యాపీగా ఎంజాయ్ చేసేలా స్టోర్ ను డిజైన్ చేశాము.ప్రతి ఒక్కరూ వచ్చి మా షేక్స్ ను రుచి చూడాలని కోరుకుంటున్నాము అని తెలిపారు.

ఇందిరాగాంధీ త్యాగాలు, సేవలు చిరస్మరణీయం

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లింగారం సురేష్ గౌడ్

ఎస్.బి. పల్లిలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



కొత్తూరు నవంబర్ 19 (ప్రజా జ్యోతి) దేశ సమగ్రత ఆత్మగౌరవం కోసం ఇందిరా గాంధీ చేసిన సేవలు త్యాగాలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లింగారం సురేష్ గౌడ్ అన్నారు.కొత్తూరు మండలం ఎస్.బి. పల్లి గ్రామంలో భారత మాజీ ప్రధాని, ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా లింగారం సురేష్ గౌడ్ నిర్వహించిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎమ్మె వెంకటయ్య ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..దేశ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి ఇందిరా గాంధీ చేసిన సేవలను కొనియాడారు.దేశ ఐక్యత, సమగ్రత కోసం ఆమె చేసిన కృషి చిరస్మరణీయమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జలగూడెం నర్సింహా గ్రామ వార్డు సభ్యులు,అంబటి మానస రమేష్,అంబటి నందు,ఇందిరమ్మ కమిటీ చైర్మన్ పిల్లోనిగూడెం హనుమంత్,ఎమ్మె పాండు,అంబటి విష్ణు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

ఉక్కు మహిళ సేవలను స్మరించుకున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు



అబ్దుల్లాపూర్ మెట్టు / నవంబర్ 19(ప్రజాజ్యోతి) భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ జయంతి వేడుకలను తుర్కయంజాల్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ కార్యదర్శి కొత్తకురుమ శివకుమార్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు కొత్తకురుమ మంగమ్మ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశాభివృద్ధికి, ప్రజాసంక్షేమానికి ఇందిరా గాంధీ అందించిన సేవలను నాయకులు ఈ సందర్భంగా స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ డివిజన్ అధ్యక్షుడు ఓర్సు శ్రీనివాస్,పార్టీ సీనియర్ నాయకులు సామ భీమ్ రెడ్డి, కొంతం వెంకట్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సునీల్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కొత్తకురుమ యశ్వంత్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల అర్జున్, నాయకులు లక్కీ వెంకట్ రెడ్డి, భద్రయ్య, వీరస్వామి గౌడ్, వంశీధర్ రెడ్డి, గిరిధర్, ప్రశాంత్, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నార్సింగి సర్కిల్ పరిధిలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

100 మందికి పైగా పాల్గొనే కార్యక్రమాల ఫంక్షన్ హాళ్ల నిర్వాహకులకు అవగాహన

సైబరాబాద్ కమిషనర్ ఆదేశాల మేరకు నార్సింగి సర్కిల్-45లో సమావేశం

సిపిసిబి పోర్టల్‌లో ముందస్తు సమాచారం తప్పనిసరి





రాజేంద్రనగర్, నవంబర్ 19 (ప్రజా జ్యోతి) సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు నార్సింగి సర్కిల్ - 45 పరిధిలో గురువారం ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సర్కిల్ పరిధిలోని ఫంక్షన్ హాళ్లు, ఫామ్‌హౌస్‌లు, పబ్బులు, రెస్టారెంట్లు మరియు ఈవెంట్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీల నిర్వాహకులు పాల్గొన్నారు. 100 మందికి పైగా పాల్గొనే కార్యక్రమాలు, వేడుకలు, సమావేశాలు నిర్వహించే నిర్వాహకులు తప్పనిసరిగా కార్యక్రమానికి కనీసం 3 పని దినాల ముందుగా సిపిసిబి ఈవెంట్ ఇంటిమేషన్ పోర్టల్ ద్వారా సంబంధిత స్థానిక సంస్థకు ముందస్తు సమాచారం అందించాలని అధికారులు స్పష్టం చేశారు.అదేవిధంగా కార్యక్రమాల సమయంలో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేయాలని, వేరు చేసిన చెత్తను అధీకృత చెత్త సేకరణ ఏజెన్సీకి అప్పగించాలని, చెత్త సేకరణ, రవాణా మరియు సరైన పారవేతకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.కమిషనర్ జారీ చేసిన సర్క్యులర్‌లోని మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో నిబంధనలను కఠినంగా అమలు చేస్తామని, ఉల్లంఘించే వారిపై నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నార్సింగి సర్కిల్ పరిధిలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరిచి, పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించేందుకు ప్రతి సంస్థ నిర్వాహకుడు బాధ్యతాయుతంగా వ్యవహరించి సహకరించాలని కోరారు.

20 వేల లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డ టోలిచౌకి సీఐ రమేష్ నాయక్

రెడ్ హ్యాండెడ్గా పట్టుబడిన ఇన్స్పెక్టర్

టోలిచౌకి పి ఎస్ లో ఏసీబీ అధికారులు మెరుపు దాడులు

హోటల్ యజమాని నుంచి రూ.20వేలు లంచం తీసుకుంటూ ఇన్స్పెక్టర్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు.

హోటల్ అర్ధరాత్రి ఒంటిగంట తర్వాతా నడిపించేందుకు నెలకు 50వేల లంచం డిమాండ్

ఇన్స్పెక్టర్ కార్యాలయంలో తనిఖీలు చేయగా లెక్కల్లో చూపని మరో రూ.1.85 లక్షల నగదు సీజ్ చేశారు.

హైదరాబాద్ నవంబర్ 19 (ప్రజా జ్యోతి) : హైదరాబాద్‌లో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు కీలక చర్యలు చేపట్టారు. టోలిచౌకి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎల్.రమేష్ నాయక్ రూ.20 వేల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. బుధవారం నవంబర్ 18 రాత్రి 9 గంటల 40 నిమిషాల సమయంలో తన కార్యాలయంలోనే డబ్బులు తీసుకుంటుండగా అధికారులు ఆకస్మికంగా దాడి చేసి పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. టోలిచౌకి పరిధిలోని ఓ హోటల్ నిర్వాహకుడిని అర్ధరాత్రి ఒంటిగంట దాటిన తర్వాత కూడా హోటల్ నడిపేందుకు అనుమతిస్తానని చెప్పి సీఐ నెలకు రూ.50 వేల చొప్పున మామూళ్లు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంలో ఇప్పటికే అక్టోబర్ 31న రూ.20 వేలు తీసుకున్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. తాజాగా మరో రూ.20 వేలు తీసుకుంటుండగా పక్కా సమాచారంతో ఏసీబీ అధికారులు దాడి చేశారు.ఈ దాడిలో సీఐ క్యాబిన్‌లోని బ్యాగులో నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా రూ.1 లక్ష, రూ.50 వేలు, రూ.20 వేలు, రూ.15 వేల నగదు ఉన్న నాలుగు కవర్లను కూడా గుర్తించారు. ఈ మొత్తాలు ఎక్కడి నుంచి వచ్చాయి? ఎవరికి సంబంధించినవి? అనే కోణంలో అధికారులు విచారణ చేపట్టారు. సీఐ రమేష్ నాయక్ అవినీతి వ్యవహారంపై ఏసీబీ అధికారులు తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పోలీస్ శాఖలో లంచం ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. స్వాధీనం చేసుకున్న నగదుకు సంబంధించిన పూర్తి వివరాలు దర్యాప్తులో వెల్లడికానున్నాయి.



పేదల గుడిసెలకు పట్టాలెప్పుడు?

సర్వే నంబర్ 75లో ఇందిరమ్మ ఇళ్ల టవర్లు నిర్మించాలి నాలుగేళ్లుగా భూ పోరాటం చేస్తున్న నిరుపేదలు

గుడిసె వాసులకు మౌలిక వసతులు కల్పించాలి సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు రామస్వామి

చేవెళ్ల, నవంబర్19(ప్రజా జ్యోతి): నాలుగేళ్లుగా గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న పేదలకు ఇంటి స్థలాల పట్టాలు ఎప్పుడు ఇస్తారని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కే. రామస్వామి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. చేవెళ్ల పట్టణంలోని సర్వే నంబర్ 75లో ఇందిరమ్మ ఇళ్ల టవర్లు నిర్మించి నిరుపేదలకు శాశ్వత నివాసం కల్పించాలని డిమాండ్ చేశారు. చేవెళ్ల మండల కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ సమీపంలో గురువారం గుడిసె వాసుల సమావేశం నిర్వహించారు. మండల పార్టీ కార్యదర్శి ఎం. సత్తి రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రామస్వామి మాట్లాడుతూ.. ఏళ్ల తరబడి సొంతింటి స్థలం కోసం పేదలు ఎదురుచూస్తున్నా వారి సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని జీవిస్తున్న నిరుపేదలకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

కనీస వసతులూ కరువే..

సర్వే నంబర్ 75లో నివాసం ఉంటున్న గుడిసెవాసులకు తాగునీరు, విద్యుత్, మొబైల్ టాయిలెట్ల వంటి కనీస మౌలిక



సదుపాయాలు కల్పించాలని రామస్వామి డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇంటి స్థల పట్టాలు మంజూరు చేయాలని, పేదల గుడిసెలను తొలగించే ప్రయత్నాలు చేయకుండా వారికి శాశ్వత నివాస హక్కు కల్పించాలని కోరారు.

హక్కులు సాధించే వరకు పోరు

భూమిలేని పేదలకు భూమి, ఇళ్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు కల్పించే వరకు సీపీఐ పోరాటం ఆగదని రామస్వామి స్పష్టం చేశారు. పేదల హక్కుల సాధన కోసం భూ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వడ్ల సత్యనారాయణ, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు వడ్ల మంజుల, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షుడు ఎండీ మక్బూల్, రైతు సంఘం నాయకుడు బి. సుభాన్‌రెడ్డి, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు బాబురావు, సీనియర్ నాయకులు డాక్టర్ షౌరీలు, బీఓసీ మండల అధ్యక్షుడు శ్రీను, రవి, శ్రీను, పాపయ్య, పోచయ్య, పెంటయ్య, యాదయ్య, లలిత, మాధవి, అంజమ్మ, సావిత్రి, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ వన్ హెల్త్ సదస్సు ఘనంగా ప్రారంభం

మనిషి, జంతువు, పర్యావరణ ఆరోగ్యంపై చర్చ

ప్రత్యేకంగా హాజరైన విదేశీ శాస్త్రవేత్తలు

రాజేంద్రనగర్, నవంబర్ 19 (ప్రజా జ్యోతి) పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం (పీవీనరసింహారావు టీవీయూ), అసోసియేషన్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ వెటర్నేరియన్స్ (ఏపీహెచ్‌వీ) సంయుక్త ఆధ్వర్యంలో ది వన్ హెల్త్ సినాప్స్, మాలిక్యులర్ టు మ్యాక్రోఎకలాజికల్, ఫ్రమ్ విజన్ టు ఇంప్లిమెంటేషన్ ఫర్ అవర్ ప్లానెట్ రెలియన్స్"లి అనే అంతర్జాతీయ సదస్సు ప్రారంభమైంది. ఈ సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో అత్యంత ఘనంగా జరిగింది. జ్యోతి ప్రజ్వలన, వందేమాతరం, జయ జయహే తెలంగాణ గీతాలాపనతో కార్యక్రమం ప్రారంభమైంది. మనిషి, జంతువు, పర్యావరణం ఈ మూడింటి ఆరోగ్యం ఒకదానితో ఒకటి విడదీయరాని విధంగా ముడిపడి ఉందనే వన్ హెల్త్



భావనను అణుస్థాయి పరిశోధనల నుండి క్షేత్రస్థాయి అమలు వరకు చర్చించడమే ఈ సదస్సు ప్రధాన ఉద్దేశం. వివిధ రాష్ట్రాలు, విదేశాల నుండి వచ్చిన పశువైద్య శాస్త్రవేత్తలు, ప్రజారోగ్య నిపుణులు, పరిశోధకులు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ అంతర్జాతీయ సదస్సుకు జర్మనీ నుండి ప్రొ. త్రినాథ్ చక్రవర్తి, అమెరికా నుండి డా. సీహెచ్. గాయత్రి అంతర్జాతీయ ప్రతినిధులుగా హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఏపీహెచ్‌వీ అధ్యక్షులు సుభాశిష్ బటబ్యాల్ మాట్లాడుతూ ఎమర్జింగ్, రీ-ఎమర్జింగ్ అంటువ్యాధులు ప్రజారోగ్యానికి పెద్ద సవాలుగా మారాయని, జూనోటిక్ వ్యాధుల నియంత్రణకు పశువైద్యులు, వైద్యులు, పర్యావరణ నిపుణులు కలిసి పనిచేయాలని అన్నారు. గౌరవ అతిథిగా హాజరైన భారత్ బయోటెక్ చీఫ్ డెవలప్మెంట్ ఆఫీసర్ డా. రాచెస్ ఎల్లా మాట్లాడుతూ టీకాల పాత్ర కీలకమని, కోవాక్సిన్, లంపీ స్కిన్ వ్యాధి టీకా అభివృద్ధి అనుభవాలను పంచుకున్నారు. భవిష్యత్తు మహమ్మారులను ఎదుర్కోవడానికి విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు, పరిశ్రమల మధ్య సమన్వయం అవసరమని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ. ఎం. జ్ఞాన ప్రకాష్ మాట్లాడుతూ ఇంతటి ప్రతిష్టాత్మక సదస్సుకు ఆతిథ్యం ఇవ్వడం గర్వకారణమని, వన్ హెల్త్ విధానంలో పశువైద్యుల పాత్ర కీలకమని అన్నారు. డీన్ ఆఫ్ ఫ్యాకల్టీస్ ప్రొ. ఎం. ఉదయ కుమార్ మాట్లాడుతూ యువ నిపుణులు ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంపొందించుకోవాలని సూచించారు.

నెర్రపల్లిలో చేయూత పెన్షన్ల పంపిణీ చేసిన సర్పంచ్ హేమలత

సంతోషం వ్యక్తం చేసిన లబ్ధిదారులు

ఎమ్మెల్యేకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు



ఇబ్రహీంపట్నం నవంబర్ 19 ప్రజాజ్యోతి: నెరపల్లి గ్రామంలో లబ్ధిదారులకు, గ్రామ సర్పంచ్ చేయూత పెన్షన్ల పంపిణీ చేశారు. ఇబ్రహీంపట్నం మండలం, నేర్రపల్లి గ్రామంలో ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే రంగారెడ్డి సహకారంతో, గ్రామ సర్పంచ్ గొడ్డెండ్ల హేమలత శ్రీహరి ఆధ్వర్యంలో 35 మంది లబ్ధిదారులకు చేయూత పింఛన్ల పంపిణీ చేయడం జరిగింది. గ్రామంలో ఎన్నో రోజులగా ఎదురుచూస్తున్న వితంతు దివ్యాంగులు కల్లుగీత కార్మికులకు చేయూత పెన్షన్లను అందించడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్, వార్డు సభ్యులు అరుణ్, పద్మ, అఖిల, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కృష్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గృహప్రవేశ వేడుకలో పామేన భీమ్ భరత్



చేవెళ్ల నవంబర్ 19(ప్రజా జ్యోతి): చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో మంగళి కుమార్ నూతన గృహప్రవేశ వేడుకకు చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పామేన భీమ్ భరత్, బీజేపీ నాయకుడు మల్గారి రమణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంగళి కుమార్ కుటుంబ సభ్యులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన గృహంలో కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జక్కన్నగారి శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు గుండాల రాములు, చేవెళ్ల నియోజకవర్గ ఎస్సీ డిపార్ట్‌మెంట్ ఛైర్మన్ సుశాంత్, నాయకులు మాధవ్ శంకర్, కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

మహిళలు చిన్నారుల సంక్షేమమే లక్ష్యం

మల్లాపూర్ తాండలో అంగన్వాడి భవనాన్ని ప్రారంభించిన

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కొత్తూరు నవంబర్ 19 (ప్రజా జ్యోతి) గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు చిన్నారుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం కొత్తూరు మండలంలోని మల్లాపూర్ తాండలో సర్పంచ్ మీనాక్షి దశరథ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై అంగన్వాడి భవనాన్ని,సిసి రోడ్లు పనులకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, మహిళా సంఘాల కార్యకలాపాలకు అవసరమైన వసతుల కల్పన, చిన్నారులకు మెరుగైన అంగన్వాడీ సేవలు అందించడం లక్ష్యంగా ఇటువంటి భవనాలు ఉపయోగపడతాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ అంబటి ప్రభాకర్,మాజీ సర్పంచ్ సుజాత శ్రీను నాయక్,ఉప సర్పంచ్ శంకర్ నాయక్,వార్డు సభ్యులు రవినాయక్,శ్రీను నాయక్, సునీత లక్ష్మీ,బుగ్గమ అంజలీ, గ్రామస్తులు దశరథ్,పాండు,కుమార్,నరసింహ,జగన్,నరేశ్, లక్ష్మణ్,రాజు, మహేందర్, నారాయణ,శివ,రాజేందర్,సిద్దు, రాము,రాజు, దాసు,రమేష్, తులసిరామ్, తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

కేశంపేట నవంబర్ 19 ప్రజా జ్యోతి ప్రతినిధి



కేశంపేట మండల పరిధిలోని సంతాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రెండో వార్డ్ నెంబర్ సరిత అత్తగారు గాండ్ల మీరమ్మ వయసు 65 సంవత్సరాలు అనారోగ్యంతో మృతి చెందింది ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి 5000 రూపాయలు మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి సానుభూతి తెలిపారు గ్రామానికి చెందిన సర్పంచ్ బర్కం యాదయ్య మృతురాలు కుటుంబానికి మూడు వేల రూపాయలు అందజేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో లక్కాకుల రాజు కారింగ్ అంజయ్య బురమోని శ్రీను బుర్ర మోని నరసింహ తో పాటు నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

తలకొండపల్లి మండలంలోనే ఆ సర్పంచ్ ఆదర్శం

తలకొండపల్లి,నవంబర్ 19 (ప్రజాజ్యోతి) రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామ సర్పంచ్ మండలంలోనే ఆదర్శంగా నిలిచి అందరి ఆదరాభిమానాలు పొందుతున్నారు.సర్పంచ్ అంటే కేవలం పదవి కాదు,బాధ్యత అని నిరూపిస్తూ గ్రామస్తుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతున్నారు.పదవి వచ్చిన నాటి నుంచి గ్రామమే తన కుటుంబంగా భావిస్తూ,ప్రతిరోజూ ఉదయాన్నే గ్రామంలో కలియతిరిగి ప్రజల సమస్యలు స్వయంగా తెలుసుకుంటున్నారు. ఎవరైనా ఫోన్ చేస్తే చాలు,పని ఏదైనా సరే స్వయంగా వచ్చి చూసి పరిష్కరించే తత్వం ఆయనది.అధికారుల చుట్టూ తిరగకుండా,ప్రజల సమస్యను తన సమస్యగా తీసుకుని పరిష్కారం అయ్యే వరకు వదలని మనస్తత్వం ఆయన సొంతం.అర్ధరాత్రి అయినా సరే,ఎవరికి కష్టం వచ్చినా ఒక్క ఫోన్ కాల్ తో వాలిపోతారని గ్రామస్తులు చెబుతున్నారు. గ్రామంలో తాగునీటి సమస్య,వీధి దీపాలు, పారిశుద్ధ్యం వంటి సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ గ్రామ రూపురేఖలనే మార్చేశారు.గ్రామంలో పేదింటి ఆడపిల్ల వివాహానికి తనదైన స్టైల్లో రూ. 10,000 నగదు మరియు పట్టుచీరను కానుకగా అందజేసి అందరి ప్రేమాభిమానాలు చూరగొంటున్నారు.కేవలం పెళ్లిళ్లకే కాదు,ఎవరైనా అనారోగ్యంతో బాధపడుతున్నా, చదువుకు డబ్బు లేక ఇబ్బంది పడుతున్నా తన వంతు సాయం చేస్తూ అండగా నిలుస్తున్నారు. ఆసుపత్రికి తీసుకెళ్లడం దగ్గర నుంచి, పెన్షన్, రేషన్ కార్డు వంటి ప్రభుత్వ పథకాలు అందేలా చూడడం వరకు ప్రతి చిన్న పనిలోనూ ముందుంటున్నారు. వృద్ధులకు, వితంతువులకు పెన్షన్ అందేలా చూస్తూ, వారికి పెద్ద దిక్కుగా అండగా ఉంటున్నారు.గ్రామంలో ఎవరికి ఆపద వచ్చినా వెంటనే స్పందించి అండగా నిలుస్తున్నారు.యువతను ఆదరిస్తూ, ఎలాంటి సమస్య వచ్చినా క్షణాల్లో పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నారు. యువతకు క్రీడలపై ఆసక్తి పెంచుతూ, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచిస్తూ మంచి మార్గదర్శకుడిగా నిలుస్తున్నారు. గ్రామంలో క్రికెట్, కబడ్డీ పోటీలు పెట్టించి యువతలో ఉత్సాహం నింపుతున్నారు. రైతులకు అండగా ఉంటూ, విత్తనాలు, ఎరువులు, నీటి సమస్యలపై అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తున్నారు. పండుగలు వచ్చాయంటే రాంపూర్ గ్రామంలో సందడే సందడి. అందరినీ ఒకే కుటుంబంలా కలుపుకుని, కులమతాలకు అతీతంగా పండుగలు జరుపుకునేలా చేస్తున్నారు.పెద్దలను గౌరవిస్తూ, చిన్నలను ప్రేమిస్తూ, అందరితో కలుపుగోలుగా ఉంటూ గ్రామస్తుల మనసు గెలుచుకున్నారు. అందుకే రాంపూర్ గ్రామస్తులు "మా సర్పంచ్ అంటేనే మా భరోసా" అని గర్వంగా



చెప్పుకుంటున్నారు. రాజకీయాలకు అతీతంగా, అందరినీ కలుపుకుని పోవడమే ఆయన విజయ రహస్యం .గ్రామాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతూ రాంపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతున్నారు.ఆయన కృషిని చూసి మండలంలోని ఇతర సర్పంచులు కూడా స్ఫూర్తి పొందుతున్నారు. రాంపూర్ గ్రామంలో సర్పంచ్ చేస్తున్న సేవలపై ఇప్పుడు మండలంలో మొత్తానికి ఆదర్శంగా మారుతోంది.

ఫోన్‌పే ద్వారా లక్ష.. ఖాతా నుంచి రూ.95 వేలు మాయం!

రైతు బ్యాంకు ఖాతాకు సైబర్ నేరగాళ్ల కన్నం

1930కు ఫిర్యాదు.. రూ.11,999 హోల్డ్‌లోకి

చేవెళ్ల నవంబర్ 19(ప్రజా జ్యోతి): ఫోన్‌పే ద్వారా బ్యాంకు ఖాతాలోకి లక్ష రూపాయలు జమయ్యాయి. కొద్దిసేపటికే ఖాతాలో ఉన్న నగదులో రూ.94,999.93 మాయమైంది. ఈ ఘటన చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని ముడిమ్యాల గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గౌలికర్ సతీష్ (38) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. వ్యక్తిగత అవసరాల కోసం పక్క పొలం యజమాని ఎండీ వాసీఫుద్దీన్‌ను డబ్బులు అడగగా, భూమి విక్రయానికి అడ్వాన్స్‌గా నవంబర్ 17న మధ్యాహ్నం 12.54 గంటలకు ఫోన్‌పే ద్వారా రూ.లక్ష బదిలీ చేశాడు. అయితే, డబ్బులు జమ అయిన 21 నిమిషాలకే మధ్యాహ్నం 1.15 గంటలకు సతీష్ యూనియన్ బ్యాంకు ఖాతా నుంచి అతడికి తెలియకుండా రెండుసార్లు నగదు డెబిట్ అయింది. తొలుత రూ.83 వేలు, మరోసారి రూ.11,999.93 కలిపి మొత్తం రూ.94,999.93 మాయమయ్యాయి. దీంతో బాధితుడు వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు ఫిర్యాదు చేయగా, 33711260061894 అక్‌నాలెడ్జ్‌మెంట్ నంబర్ జారీ అయింది. అందులో రూ.11,999.93 మొత్తాన్ని హోల్డ్‌లో ఉంచినట్లు సమాచారం. ఈ ఘటనపై బాధితుడు చేవెళ్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అక్రమ లావాదేవీలకు పాల్పడిన వ్యక్తులను గుర్తించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ, యూపీఐ పిన్, ఏటీఎం పిన్ ఇతరులకు చెప్పవద్దని పోలీసులు సూచించారు. అపరిచితులు పంపే లింకులను క్లిక్ చేయడం, యూపీఐ కలెక్షన్ రిక్వెస్టులను ఆమోదించడం చేయకూడదన్నారు. ఖాతాలో లావాదేవీలను ఎప్పటికప్పుడు



పరిశీలించాలని, సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు ఫోన్ చేయాలని లేదా సైబర్ క్రైమ్ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

నకిలీ పత్రాలతో 15 ఎకరాల భూమికి ఎసరు!

ఇతరుల భూములు కాజేసేందుకు పక్కా స్కెచ్

ఎనిమిదేళ్ల నాటి కేసులో ఒకరి అరెస్ట్

నకిలీ ఏజీపీఏతో అక్రమ రిజిస్ట్రేషన్

పామేన భూముల వ్యవహారంలో చేవెళ్ల పోలీసుల చర్య

చేవెళ్ల నవంబర్ 19(ప్రజా జ్యోతి): ఇతరుల భూములను కాజేసేందుకు నకిలీ పత్రాలతో కుట్ర పన్నిన వ్యవహారంలో ఒకరు పోలీసులకు చిక్కారు. పామేన గ్రామ శివారులోని సర్వే నంబర్లు 135, 138లో ఉన్న సుమారు 15 ఎకరాల 7 గుంటల భూమిని అక్రమంగా స్వాధీనం చేసుకునేందుకు నకిలీ ఏజీపీఏ పత్రాలు సృష్టించినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ఈ కేసులో చేవెళ్లకు చెందిన టేకులపల్లి శ్రీనివాస్ అలియాస్ గుట్టి శ్రీను (41)ను నవంబర్ 19న పోలీసులు అరెస్ట్ చేశారు.

వారసులుగా చూపించి.. పత్రాల సృష్టి!

పామేన గ్రామానికి చెందిన మామిడి మంజుల, మరికొందరు బాధితులు రిజిస్ట్రేషన్ ద్వారా వ్యవసాయ భూములు కొనుగోలు చేసి, రెవెన్యూ రికార్డుల్లో పేర్లు నమోదు చేసుకున్నారు. పట్టాదారు పాస్‌పుస్తకాలు, టైటిల్ డీడ్లు కూడా పొందారు. అయితే కొందరు వ్యక్తులు కుమ్మక్కై అసలు భూమి యజమానులు కాని వారిని యజమానులు, వారసులుగా చూపిస్తూ భూములను కాజేసేందుకు పథకం రచించారు. ఇందులో భాగంగా 2018 మార్చి 23న చేవెళ్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏజీపీఏ డాక్యుమెంట్ నంబర్ 4678/2018ను రిజిస్ట్రేషన్ చేయించినట్లు దర్యాప్తులో గుర్తించారు. విక్రేతల పేర్లు, ఓటరు గుర్తింపు కార్డుల వివరాల్లో వ్యత్యాసాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అసలు పట్టాదారు కందాడ రామయ్యకు వారు చట్టబద్ధమైన వారసులని నిరూపించే ఆధారాలు కూడా లభించలేదని తెలిపారు.

ఓనిమిదేళ్ల తర్వాత చిక్కిన నిందితుడు

వివాదాస్పద ఏజీపీఏలో బాధితుల భూములను సైతం చేర్చినట్లు గుర్తించిన పోలీసులు 2018లో క్రైమ్ నంబర్ 172/2018 కింద కేసు నమోదు చేశారు. తాజాగా నమ్మదగిన సమాచారం మేరకు టేకులపల్లి శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం చట్టపరమైన ప్రక్రియ పూర్తి చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. ఈ వ్యవహారంలో ఇతరుల పాత్రపై దర్యాప్తు కొనసాగుతోంది.

మానవత్వం చాటిన మహేందర్‌రెడ్డి!

ప్రమాద బాధితుడిని చూసి ఆగిన కాన్వాయ్

అచేతనంగా పడి ఉన్న వ్యక్తిని స్వయంగా ఆసుపత్రికి తరలింపు

మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశం





చేవెళ్ల నవంబర్ 19(ప్రజా జ్యోతి): అధికారిక కార్యక్రమానికి వెళ్తున్న శాసనమండలి ప్రభుత్వ చీఫ్‌విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి మార్గమధ్యలో మానవత్వం చాటుకున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడి అచేతనంగా పడి ఉన్న వ్యక్తిని చూసి చలించిపోయారు. వెంటనే తన కాన్వాయ్‌ను ఆపి బాధితుడికి అండగా నిలిచారు. సకాలంలో వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారు. మల్కాజిగిరిలో కొత్త పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి వెళ్తుండగా మౌలాలి పరిధిలోని ఆనంద్‌బాగ్ ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. వరంగల్‌కు చెందిన సురేష్ లారీ ఢీకొనడంతో రోడ్డుపై అచేతనంగా పడి ఉండటాన్ని మహేందర్‌రెడ్డి గమనించారు. వెంటనే వాహనాలను నిలిపి బాధితుడి వద్దకు చేరుకున్నారు. స్థానిక ట్రాఫిక్ సిబ్బంది, తన వ్యక్తిగత భద్రతా సిబ్బంది సహకారంతో పోలీసు వాహనంలో సురేష్‌ను ఆసుపత్రికి తరలించారు.

గాంధీ ఆసుపత్రికి తరలింపు

కూరగాయల వ్యాపారం చేసే సురేష్ మార్కెట్‌కు వెళ్తుండగా లారీ ఢీకొట్టినట్లు తెలిసింది. బాధితుడిని గాంధీ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించాలని మహేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి వర్గాలకు ఫోన్ చేసి బాధితుడి పరిస్థితిని వివరించి, తక్షణమే వైద్య సేవలు అందించాలని సూచించారు. మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ సైతం ఈ సమయంలో బాధితుడికి అండగా నిలిచారు.

సకాలంలో స్పందన.. అభినందనలు

ప్రమాద సమయంలో తనను ఆదుకుని ఆసుపత్రికి తరలించడమే కాకుండా మెరుగైన వైద్యం అందేలా చొరవ చూపిన మహేందర్‌రెడ్డికి సురేష్ కృతజ్ఞతలు తెలిపారు. అధికారిక కార్యక్రమానికి వెళ్తున్నప్పటికీ ఆపదలో ఉన్న వ్యక్తికి సాయం చేసేందుకు ముందుకొచ్చిన ఆయన తీరును స్థానికులు అభినందించారు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నిబంధనలు పాటించాలని, ప్రమాదాల నివారణకు బాధ్యతగా వ్యవహరించాలని మహేందర్‌రెడ్డి సూచించారు.

బాధిత కుటుంబానికి అండగా నిలిచిన మాజీమంత్రి నిరంజన్ రెడ్డి



తలకొండపల్లి, నవంబర్ 19 (ప్రజాజ్యోతి) రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని చెన్నారం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.ఏఎంసీ మాజీ డైరెక్టర్ రమేష్ నాయక్ మరియు వార్డు నెంబర్ శ్రీను యొక్క మాతృమూర్తి అనారోగ్య కారణాల వల్ల స్వర్గస్తులయ్యారు.ఈ విషయం తెలుసుకున్న వివిధ పార్టీల నాయకులు మరియు కుటుంబ సభ్యులతో పాటు బంధువులు,గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి బాధిత కుటుంబాన్ని ఓదార్చారు.తమ కుటుంబానికి అండగా నిలిచిన తల్లిని కోల్పోయామని కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.విషయం తెలుసుకున్న మాజీ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి,కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చెన్నారం గ్రామానికి చేరుకుని,మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు.ఈ కష్ట సమయంలో అండగా ఉంటామని వారికి భరోసా ఇచ్చారు. దహన సంస్కారాల నిమిత్తంకై బాధిత కుటుంబానికి ఆర్థిక సాయంగా మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ రూ.5,000,ఆమనగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి రూ.5,000,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ మరియు మాజీ జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ రూ.3,000,గ్రామ మాజీ సర్పంచ్ స్వప్న భాస్కర్ రెడ్డి రూ.3,000 ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ స్వప్న భాస్కర్ రెడ్డి,అమనగల్ మున్సిపల్ కౌన్సిలర్ పాపిశెట్టి రాము,కంటెస్టెంట్ సర్పంచ్ రమేష్ నాయక్,వార్డు సభ్యులు మల్లేష్,రాములు,శారద,శంకర్ మరియు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు రవి,మహేష్ మరియు వివిధ పార్టీల నాయకులు,గ్రామ పెద్దలు,యువకులు పాల్గొని సంతాపం తెలిపారు.

దేవుని పడకల్ కు నేడు గవర్నర్ ఇంద్రసేనారెడ్డి రాక

రైతు ఉత్పత్తిదారుల సంఘం భవనానికి శంకుస్థాపన



తలకొండపల్లి,నవంబర్ 19 (ప్రజాజ్యోతి): తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల్ గ్రామంలో మహాధార్ రైతు ఉత్పత్తిదారుల సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్మించనున్న రైతు సౌకర్య కేంద్రం,అడ్మిన్ బ్లాక్,సెంట్రల్ ప్రాసెసింగ్ యూనిట్,కోల్డ్ స్టోరేజ్,కార్యకులు,సిబ్బంది వసతి భవనాల నిర్మాణానికి నేడు 20న శుక్రవారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పడకల్ సర్పంచ్ డోకూరి సునీతా ప్రభాకర్ రెడ్డి ప్రకటనలో తెలిపారు.నేడు ఉదయం 9:30 గంటలకు జరిగే కార్యక్రమానికి త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డితో పాటు ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి,బాన్సువాడ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమానికి మండల నాయకులు,కార్యకర్తలు,అభిమాను లు,ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి దిగ్విజయం చేయాలని వారు కోరారు.

పేదింటికి బీమా భరోసా.. ఇందిరమ్మ చేయూత

అర్హులైన కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా

నేడు చేవెళ్లలో పథకం ప్రారంభం

చేవెళ్ల ఆర్డీఓ పార్థసింహారెడ్డి



చేవెళ్ల, నవంబర్ 19(ప్రజా జ్యోతి): కుటుంబ పెద్దను కోల్పోయిన నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేస్తోందని చేవెళ్ల ఆర్డీవో తెలిపారు. ఈ పథకం కింద అర్హులైన కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా కల్పించనున్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో ఈ నెల 20న ఉదయం 10.30 గంటలకు కేజీఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పథకాన్ని ప్రారంభించనున్నారు. 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయస్సున్న కుటుంబంలోని ప్రధాన సంపాదనపరుడైన ఒక వ్యక్తికి మాత్రమే బీమా వర్తిస్తుంది. కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మంది సంపాదిస్తున్నా.. వారిలో ఒకరిని కుటుంబ సభ్యులే ఎంపిక చేసుకోవచ్చు. నవంబర్ 19 నుంచి డిసెంబర్ 18 వరకు నమోదు ప్రక్రియ కొనసాగనుంది. గ్రామీణ ప్రాంతాల్లో గ్రామపంచాయతీ కార్యాలయాల్లో, పట్టణ ప్రాంతాల్లో వార్డు కార్యాలయాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నారు. తొలి దశలో రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు అవకాశం కల్పించనున్నారు. పథకం అమలులో నిర్లక్ష్యం చేయకుండా అర్హులైన ప్రతి కుటుంబం వివరాలను పక్కాగా నమోదు చేయాలని ఆర్డీవో అధికారులను ఆదేశించారు. ప్రత్యేక శిబిరాల నిర్వహణ, ప్రజలకు అవగాహన కల్పించడంపై దృష్టి సారించాలని సూచించారు. ఈ నెల 20న జరిగే కార్యక్రమానికి తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

చందానగర్ లో సీసీ కెమెరాల ప్రారంభోత్సవం

విశిష్ట అతిథిగా హాజరైన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి,నవంబర్ 19 (ప్రజాజ్యోతి): చందానగర్ పోలీస్ స్టేషన్ సైబరాబాద్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథిగా శేరిలింగంపల్లి డీసీపీ సీహెచ్.శ్రీనివాస్,ఐపీఎస్ చందానగర్ సీఐ శ్రీధర్ తో కలిసి హాజరై సీసీ కెమెరాలను ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీస్ శాఖ ఏర్పాటు చేస్తున్న సీసీ కెమెరాలు నేరాల నియంత్రణకు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ప్రతి కాలనీ,ప్రతి బస్తీ,ప్రతి ప్రధాన కూడలిలో సీసీ కెమెరాలు ఉంటే మహిళలకు, పిల్లలకు,వృద్ధులకు మరింత భద్రత కలుగుతుందని పేర్కొన్నారు.ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరించి తమ తమ కాలనీలలో, అపార్ట్ మెంట్ లలో,వ్యాపార సముదాయాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కార్పొరేటర్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో





సీనియర్ నాయకులు మిరియాలు రాఘవరావు,కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్,తెలంగాణ బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు భేరి రామ్ చందర్ యాదవ్,గఫూర్, ప్రెసిడెంట్ రవి యాదవ్, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్,గచ్చిబౌలి విలేజ్ ప్రెసిడెంట్ సయ్యద్ నయీమ్,గోపినగర్ అంబేద్కర్ భవన్ ప్రెసిడెంట్ రమేష్, సుదర్శన్ నగర్ కాలనీ యూత్ ప్రెసిడెంట్ రమేష్, నెహ్రూనగర్ మైనారిటీ యూత్ ప్రెసిడెంట్ షైక్ గఫర్,రవీందర్,సుధాకర్ రెడ్డి,అలీ,అజీమ్, నర్సింహా,మహేందర్ సింగ్, మహమ్మద్ సిరాజ్, శేరిలింగంపల్లి నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సురేష్,ప్రధాన కార్యదర్శి రవీందర్,ఉప అధ్యక్షులు పరశురామ్, మల్లేష్,విజయ్, సత్యనారాయణ, సమీర్, భరత్ గౌడ్,రేవంత్, దశరథ్, విట్టల్, నాందేవ్ పోలీస్ శాఖ సిబ్బంది, స్థానిక నాయకులు,కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పేదవాడి కన్నీరు తుడిచే ప్రభుత్వమే..నిజమైన ప్రజా ప్రభుత్వం

హుస్సేన్ బీకి జరిగిన న్యాయం..అందరికీ స్ఫూర్తి

ఎమ్మెల్యే శంకరన్నకు,ఉప సర్పంచ్ అండాలుకు జీవితాంతం రుణపడి ఉంటా:హుస్సేన్ బీ

10 ఏళ్లుగా రేషన్ కార్డు లేక..5 ఏళ్లుగా పెన్షన్ కోసం తిరిగి

చివరికి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మాకు న్యాయం జరిగింది.. హుస్సేన్ బీ

కొత్తూరు నవంబర్ 19 (ప్రజా జ్యోతి) కొత్తూరు మండలంలోని తీగాపూర్ (ఫాతిమాపూర్) ఒక పేద మహిళకు 10 సంవత్సరాలుగా రేషన్ కార్డు లేదు.భర్త చనిపోయి 5 సంవత్సరాలుగా పెన్షన్ కోసం కాళ్లు అరిగేలా తిరిగింది.గత ప్రభుత్వంలో ఎన్ని సార్లు అడిగినా పట్టించుకున్న వారు లేరు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకనే ఆమెకు న్యాయం జరిగిందని తెలిపారు.ఆమె పేరు హుస్సేన్ బీ వివరాలకు వెళితే.. కొత్తూరు మండలం తీగాపూర్ (ఫాతిమాపూర్)గ్రామానికి చెందిన నిరుపేద మహిళ.

ఆమె మాటల్లోనే..

నా భర్త చనిపోయి 5 సంవత్సరాలు అయ్యింది. పెన్షన్ కోసం ఎన్నో సార్లు తిరిగాను.ఎవరూ పట్టించుకోలేదు.10 సంవత్సరాలుగా మాకు రేషన్ కార్డు లేదు.రేషన్ బియ్యం లేక ఎంతో ఇబ్బంది పడ్డాం.బిడ్డలతో పస్తులు ఉండాల్సిన పరిస్థితి వచ్చింది.

కాంగ్రెస్ ప్రభుత్వం

కాంగ్రెస్ ప్రభుత్వం
వచ్చాకనే మాకు అన్ని పథకాలు అందుతున్నాయి. ఇప్పుడు మాకు న్యాయం జరుగుతోంది అంటూ హుస్సేన్ బీ కన్నీళ్లతో తన గోడును వెళ్లబోసుకున్నారు.ఎమ్మెల్యే గారికి,సీఎం గారికి,తీగాపూర్ ఉపసర్పంచ్ అండాలుకు ప్రత్యేక కృతజ్ఞతలు ఈ సందర్భంగా హుస్సేన్ బీ.. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి,తీగాపూర్ ఉపసర్పంచ్ అండాలుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే శంకర్ గారు మా సమస్యను అర్థం చేసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన ఉంది.మా లాంటి పేదవాళ్లకు ఇప్పుడు ధైర్యం వచ్చింది.

ఇది ఒక్క హుస్సేన్ బీ కథ కాదు..

తీగాపూర్ లాంటి ఎన్నో గ్రామాల్లో ఇలా గత ప్రభుత్వంలో పథకాలు అందక ఇబ్బంది పడ్డ పేదలకు.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయం జరుగుతోందని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు.రేషన్ కార్డు, పెన్షన్,ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి పథకాలు..ఇలా ప్రతి పథకం నిజమైన అర్హులకు చేరడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, దానికి హుస్సేన్ బీ కథే నిదర్శనమని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు.
పేదవాడి కన్నీరు తుడిచే ప్రభుత్వమే.. నిజమైన ప్రజా ప్రభుత్వం



హుస్సేన్ బీకి జరిగిన న్యాయం.. అందరికీ స్ఫూర్తి

తలకొండపల్లిలో మురుగు ముప్పు.. రోడ్లపై నిలిచిన డ్రైనేజీ నీరు

దుర్వాసనతో అల్లాడుతున్న ప్రజలు.. పందుల స్వైర విహారం

అధికారులు పట్టించుకోకపోవడంతో పెరిగిపోతున్న రోగాల భయం

తలకొండపల్లి, నవంబర్ 19 (ప్రజాజ్యోతి) తలకొండపల్లి మండల కేంద్రంలోని 2వ వార్డులో డ్రైనేజీ సమస్య తీవ్ర రూపం దాల్చింది.గ్రామంలోని ఆరు లైన్ల డ్రైనేజీలు ప్రధాన లైన్ లో కలవడంతో మురుగునీరు బయటకు వచ్చి రోడ్లపై నిలిచిపోయింది.నెలల తరబడి ఈ సమస్య ఉన్నా పట్టించుకునే నాథుడే లేడని వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోడ్డు పక్కనే డ్రైనేజీ పైపులు పగిలి,సిమెంట్ రోడ్డు కుంగిపోయి మురుగునీరు గుంతల్లో నిల్వ ఉండిపోయింది.ఇళ్ల ముందు నుండే మురుగునీరు ప్రవహిస్తుండటంతో పిల్లలు,వృద్ధులు ఇంటి నుండి బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. దుర్వాసనతో ఇళ్లలో ఉండలేకపోతున్నామని,భోజనం చేసే





సమయంలో కూడా దుర్వాసన భరించలేకపోతున్నామని మహిళలు వాపోతున్నారు. దోమలు పెరిగిపోయి డెంగ్యూ, మలేరియా ,టైఫాయిడ్ వంటి వ్యాధులు వస్తాయేమోనని ప్రజలు భయాందోళనలో ఉన్నారు.మురుగు కాల్వల్లో పందులు స్వైర విహారం చేస్తుండటంతో పరిస్థితి మరింత దారుణంగా మారింది.ఈ సమస్య పరిష్కారానికి సుమారు రూ. 25 లక్షలు అవసరమని,నిధులు విడుదల కాక పనులు నిలిచిపోయాయని సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ తెలిపారు.ప్రభుత్వం నిధులిస్తే పనులు పూర్తి చేస్తామన్నారు.డ్రైనేజీ సమస్యకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని ఆయన ఆరోపించారు.అధికారులు వెంటనే స్పందించి నిధులు మంజూరు చేసి,డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని వార్డు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ఆందోళనకు దిగుతామని సర్పంచ్ హెచ్చరిస్తున్నారు.

కార్మికులకు రూ.42 వేల కనీస వేతనం కల్పించాలి:

ఆలేటి ఎల్లయ్య సీఐటీయూ

ఎల్బీనగర్ నవంబర్ 19 (ప్రజాజ్యోతి) కార్మికులకు నెలకు రూ.42 వేల కనీస వేతనం చెల్లించాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య డిమాండ్ చేశారు. డిసెంబర్ 1 నుంచి 3 వరకు ఢిల్లీలో జరిగే కార్మిక పోరాటాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జీహెచ్ఎంసీ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో కర్మన్‌ఘాట్ చౌరస్తాలో ఎంఎంసీ కార్మికులకు సంబంధించిన కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, పెన్షన్లు పెంచాలని, స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 1న చలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా పార్లమెంట్ ముట్టడి పోరాటానికి లక్షలాది మంది కార్మికులు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్మికుల హక్కులు, సంక్షేమం పట్ల పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



ఇందిరాగాంధీ సేవలు సదా స్ఫూర్తిదాయకం

సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

పేదల ఆర్థిక భద్రత కోసమే జీవిత బీమా పథకం

బీమా పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి



యాచారం, నవంబర్ 19 (ప్రజాజ్యోతి): గరీబీ హటావో నినాదం ముందుకు తీసుకొచ్చి పేద ప్రజల సంక్షేమం కోసం ఇందిరాగాంధీ తీసుకున్న నిర్ణయాలు సదా స్ఫూర్తిదాయకమని సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ పేర్కొన్నారు. స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి 109వ జయంతి సందర్భంగా మేడిపల్లి నక్కర్త గ్రామపంచాయతీలో సర్పంచ్ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభించారు. పేద కుటుంబాలకు ఆర్థికంగా భద్రత, భరోసా కల్పించేలా ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రవేశపెట్టిందని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించిందని సర్పంచ్ పేర్కొన్నారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తి పేరున ఈ పథకాన్ని నమోదు చేస్తారని బీమా పథకంలో ప్రతి ఒక్కరు నమోదు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పలువురు వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శి శ్రీలత, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కందుకూరి బాలరాజ్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రూ. 19 లక్షల గంజాయి స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు

38 కేజీల గంజాయి స్వాధీనం ఇద్దరి అరెస్ట్



శేరిలింగంపల్లి,నవంబర్ 19 (ప్రజాజ్యోతి): ఒరిస్సా ప్రాంతం నుంచి రైల్లో గంజాయిని తీసుక వచ్చిన ఇద్దరు వ్యక్తులను ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్ సి టీం సిఐ వెంకటేశ్వర్లు,ఎస్సై మంజు సిబ్బంది కలిసి పట్టుకున్నారు.నిందితుల వద్ద 38 కేజీల గంజాయి పాకెట్లను స్వాధీనం చేసుకున్నారు.సికింద్రాబాద్ వెస్ట్ మెట్రో స్టేషన్ సమీపంలో గంజాయిని తీసుకు వెళ్లాల్సినటువంటి వ్యక్తుల కోసం ఎదురుచూస్తున్న క్రమంలో ఎస్టిఎఫ్ టీం అరెస్ట్ చేశారు. ఈ కేసులో గంజాయి ఒరిస్సా నుంచి తీసుకొచ్చిన నీలేష్ 21 ఇయర్స్ టు ఫెన్ 19 ఇయర్స్ లను అరెస్ట్ చేసి గంజాయితో పాటు నిందితులిద్దరిని మల్కాజిగిరి ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

మార్కెట్ రద్దీలో బ్యాగు చోరీ

తులం బంగారు గొలుసు, రూ.11 వేల నగదు అపహరణ

చేవెళ్ల నవంబర్ 19(ప్రజా జ్యోతి): కూరగాయల మార్కెట్‌లో రద్దీని ఆసరాగా చేసుకుని గుర్తుతెలియని వ్యక్తులు ఓ మహిళ హ్యాండ్‌బ్యాగును అపహరించారు. అందులో ఉన్న తులం బంగారు గొలుసు, రూ. 11 వేల నగదుతో ఉడాయించారు. ఈ ఘటన చేవెళ్లలో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని రంగారెడ్డి కాలనీకి చెందిన కళ్యెముల లక్ష్మి (35) కూరగాయలు కొనుగోలు చేసేందుకు సాయంత్రం 5.20 గంటలకు మార్కెట్‌కు వెళ్లారు. తన కుమారుడికి చెందిన మరమ్మతు చేయించాల్సిన తులం బంగారు గొలుసు, రూ. 11 వేల నగదును చిన్న బ్రౌన్ రంగు హ్యాండ్‌బ్యాగులో పెట్టుకుని వెంట తీసుకెళ్లారు. 5.30 గంటల సమయంలో అంగడిలోని పోచమ్మ గుడి ఎదురుగా టమాటాలు కొనుగోలు చేసి డబ్బులు చెల్లించేందుకు చూడగా బ్యాగు కనిపించలేదు. చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించకపోవడంతో గుర్తుతెలియని వ్యక్తులు బ్యాగును అపహరించి ఉంటారని అనుమానిస్తూ బాధితురాలు చేవెళ్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. చోరీకి గురైన బంగారు గొలుసు, నగదు ఆచూకీ కోసం విచారణ కొనసాగిస్తున్నారు.

అంతారం గ్రామంలో ఘనంగా శానమోని కిష్టయ్య దశదినకర్మ కార్యక్రమం



తలకొండపల్లి,నవంబర్ 19 (ప్రజాజ్యోతి) తలకొండపల్లి మండలంలోని అంతారం గ్రామంలో గురువారం కీ.శే.శానమోని కిష్టయ్య దశదినకర్మ ఘనంగా జరిగింది.కీ.శే. శానమోని కిష్టయ్య ఈ నెల 10వ తేదీన మరణించారు.ఆయన దశదినకర్మ కార్యక్రమం గురువారం మధ్యాహ్నం అంతారం గ్రామంలో కుటుంబ సభ్యులు ఏర్పాటు చేయడం జరిగింది.కుటుంబ సభ్యులు,బంధువులు, గ్రామస్తులు,వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కిష్టయ్య తన జీవితాంతం కష్టపడి కుటుంబాన్ని నిలబెట్టిన మహనీయుడు.పిల్లలను ఉన్నత చదువులు చదివించి,సమాజంలో మంచి స్థానంలో నిలబెట్టారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ కిష్టయ్య కుటుంబానికి పెద్ద దిక్కుగా,ఆదర్శనీయులుగా జీవించారని,ఆయన చూపిన మార్గంలోనే నడుస్తూ ఆయన ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు.తండ్రి లేని లోటు ఎన్నటికీ తీరదని,కానీ ఆయన జ్ఞాపకాలు ఎప్పటికీ తమతోనే ఉంటాయని భావోద్వేగంతో తెలిపారు.ఈ కార్యక్రమంలో కుమారులు టిజీటిఏజేసీ వైస్ చైర్మన్ శానమోని నర్సిములు,శానమోని తిరుపతయ్య,శానమోని రవి మరియు కుటుంబ సభ్యులతో పాటు పాత్రికేయులు దరువుల శంకర్,వెంకట్ రెడ్డి,మహేష్, శేఖర్, కరుణాకర్,గ్రామ పెద్దలు,ఉపాధ్యాయులు,వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana.
Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

పత్రికా స్వేచ్ఛపై దాడి సహించం.. అనధికార జోక్యంపై భగ్గుమన్న పాత్రికేయ లోకం!

పారదర్శకతను ప్రశ్నిస్తే అసహనమా?

అధికారిక ఛాంబర్‌లో చైర్‌పర్సన్ భర్త ఆనంద్ దురుసు ప్రవర్తనపై కల్వకుర్తి జర్నలిస్టుల ఆగ్రహం



తలకొండపల్లి కల్వకుర్తి, నవంబర్ 19 (ప్రజాజ్యోతి) ప్రజాస్వామ్య వ్యవస్థలో పారదర్శకతను కాపాడుతూ,ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచే పత్రికా రంగం గౌరవానికి భంగం కలిగించేలా కల్వకుర్తి పురపాలక సంఘంలో జరిగిన ఘటనపై పాత్రికేయ లోకం తీవ్రంగా స్పందించింది.విధి నిర్వహణలో భాగంగా అధికారికసమాచారం కోసం వెళ్లిన 'నల్లమల' ప్రతినిధి పట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త ఆనంద్ దురుసుగా ప్రవర్తించడాన్ని కల్వకుర్తి జర్నలిస్టులు, ప్రజాసంఘాల నాయకులు ముక్తకంఠంతో ఖండించారు.పట్టణంలో రోడ్డు విస్తరణలో భాగంగా ఉపాధి కోల్పోతున్న వీధి వ్యాపారులకు (స్ట్రీట్ వెండర్స్) షాపుల కేటాయింపు కోసం రూపొందించిన జాబితాలో,గతంలోనే ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్‌లో దుకాణాలు పొందిన కుటుంబాలకు మళ్లీ చోటు కల్పించారన్న అంశంపై బుధవారం 'నల్లమల' దినపత్రికలో ఆధారాలతో సహా కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన మున్సిపల్ చైర్‌పర్సన్ ఎం. రత్నమాల స్వయంగా విలేకరికి ఫోన్ చేసి, విచారణలో ఆ రెండు పేర్లను తొలగించి కలెక్టర్ ఆదేశాల మేరకు డ్రా తీసి 59 మంది అర్హులను ఎంపిక చేశామని వివరణ ఇచ్చారు. అంతేకాకుండా,ఆఫీసుకు వస్తే ఆ తుది జాబితా వివరాలను స్వయంగా ఇస్తానని, రాకుంటే వాట్సాప్ ద్వారా పంపిస్తానని స్పష్టమైన హామీ ఇచ్చారు.చైర్‌పర్సన్ ఇచ్చిన మాటకు విలువనిచ్చి, తుది జాబితాలోని వాస్తవాలను పరిశీలించి ప్రజలకు యథాతథంగా తెలియజేయాలనే బాధ్యతాయుతమైన వృత్తి ధర్మంతో విలేకరి బుధవారం మున్సిపల్ కార్యాలయానికి వెళ్లారు. అయితే, అధికారిక ఛాంబర్‌లో చైర్‌పర్సన్ పక్కనే ఆసీనులైన ఆమె భర్త ఆనంద్, ఎలాంటి అధికారిక హోదా లేనప్పటికీ పాలనా వ్యవహారాల్లో కలుగజేసుకుని విలేకరి పట్ల అసహనంతో, దురుసుగా మాట్లాడారు. వాస్తవాలను రాసే జర్నలిస్టులను శత్రువులుగా చూడటం సరికాదని విలేకరి ఎంతో సంయమనంతో, హుందాగా సూచించినప్పటికీ ఆనంద్ తన తీరు మార్చుకోకుండా పబ్లిక్ డాక్యుమెంట్లను ఇవ్వడానికి నిరాకరించారు. ప్రభుత్వ కార్యాలయంలో వాగ్వాదానికి దిగడం వృత్తి ధర్మం కాదని భావించిన విలేకరి, పత్రికా గౌరవాన్ని కాపాడుతూ అక్కడి నుంచి మౌనంగా బయటకు వచ్చారు.తెలంగాణ మున్సిపల్ చట్టం-2019లోని సెక్షన్ 51, 52, 53, 55 ప్రకారం పరిపాలనా వ్యవహారాలు, అధికారిక రికార్డుల నిర్వహణ కేవలం ప్రజల చేత ఎన్నికైన ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కమిషనర్ పరిధిలోనే ఉంటాయి తప్ప కుటుంబ సభ్యులకు ఎలాంటి అధికారం ఉండదు. అలాగే సమాచార హక్కు చట్టం-2005లోని సెక్షన్ 4 ప్రకారం ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల జాబితాలు ప్రజలందరికీ అందుబాటులో ఉండాల్సిన పబ్లిక్ రికార్డులు. అలాంటి పబ్లిక్ డాక్యుమెంట్లను చూపించడానికి నిరాకరించడం, పైగా సమాచారం అడిగిన జర్నలిస్టుపై అనధికార వ్యక్తులు అసహనం ప్రదర్శించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని స్థానిక పాత్రికేయులు, మేధావులు పేర్కొన్నారు.ప్రజా సమస్యలను, పాలనలోని లోపాలను వెలికితీయడం పత్రికల బాధ్యత అని, ఇలాంటి అసహన ధోరణులతో నిజాలను అడ్డుకోవడం సాధ్యం కాదని కల్వకుర్తి జర్నలిస్టులు స్పష్టం చేశారు. పాత్రికేయ వృత్తి గౌరవానికి, పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగితే ఐక్యమై పోరాడుతామని హెచ్చరించారు.మున్సిపల్ కార్యాలయంలో పబ్లిక్ రికార్డుల గోప్యతపైనా, అధికారిక ఛాంబర్‌లో అనధికార వ్యక్తుల ప్రమేయంపైనా జిల్లా కలెక్టర్, మున్సిపల్ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి కార్యాలయ సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా విచారణ జరిపించాలని, స్ట్రీట్ వెండర్ల తుది జాబితాను బహిర్గతం చేయాలని జర్నలిస్టులు, ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి.ఈ కార్యక్రమంలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు శేఖర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, నాగేష్, రామచందర్, కస్తూరి శీను, వెంకటయ్య, సంతోష్, యూసుఫ్ బాబా, జాహీద్, అశోక్, కోటేష్, కార్తీక్, నరేష్ గౌడ్, శ్రీధర్, రాజు, శేఖర్ ఆచారి, నిరంజన్, వల్లభ శీను తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ఫలాల లబ్ధి పొందడమే ప్రభుత్వ లక్ష్యం

మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు

లబ్ధిదారులకు చేయూత పింఛన్ల పత్రాల అందజేత



యాచారం, నవంబర్ 19 (ప్రజాజ్యోతి): పేదల సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పనిచేస్తున్నారని మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. నందివనపర్తిలో మంజూరైన నూతన చేయూత పింఛన్ల పత్రాలను రాచర్ల వెంకటేశ్వర్లు సర్పంచ్ విజయ్ కుమార్ తో కలసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభివృద్ధి పనులు ఎప్పటికప్పుడు గుర్తించి వందల కోట్లు నిధులు కేటాయించి అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు అర్హులైన పేదలు లబ్ధి పొందడంతోనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు.ఎపేద ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం తీసుకొచ్చిందని రూ.5 లక్షల జీవిత బీమా పథకాన్ని నేడు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని పేర్కొన్నారు. పథకం లబ్ధి పొందేలా ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పాలకవర్గం సహకారంతో గ్రామ అభివృద్ధి విషయమై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేసేలా కోరుతామని తద్వారా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయ్ కుమార్, ఉపసర్పంచ్ శ్రీశైలం, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి ,వార్డ్ సభ్యులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్రె శ్రీశైలం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మూడేడ్ల వెంకట్ రెడ్డి, ముచర్ల యాదగిరి, తెలగమళ్ళ రవి, నరేందర్, కొండాపురం శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు (కన్నె స్వామి) అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవం

భక్తిశ్రద్ధలతో నిర్వహించిన మహా పడిపూజ.. హాజరైన బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు, ప్రజాప్రతినిధులు, అయ్యప్ప స్వాములు, భక్తులు





కుత్బుల్లాపూర్ నవంబర్ 19(ప్రజా జ్యోతి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ పరిధిలోని శంభీపూర్‌లో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు (కన్నె స్వామి) నివాసంలో మాన్యశ్రీ అరుణ్ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధలతో కన్నులపండువగా జరిగింది.ఈ మహా పడిపూజ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు హాజరై అయ్యప్ప స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు వి. శ్రీనివాస్ గౌడ్ , తలసాని శ్రీనివాస్ యాదవ్ , పువ్వాడ అజయ్ , జగదీశ్వర్ రెడ్డి , మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ రావు , శాసన మండలి ప్రతిపక్ష నాయకులు ఎమ్మెల్సీ మధుసూదనాచారి , శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ ముదిరాజ్ , మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి , ఎమ్మెల్యేలు కేపి వివేకానంద్ , మాధవరం కృష్ణారావు , గూడెం మహిపాల్ రెడ్డి , పాడి కౌశిక్ రెడ్డి , కొత్త ప్రభాకర్ రెడ్డి , సునీతా లక్ష్మారెడ్డి , ఎమ్మెల్సీలు దాసోజు శ్రవణ్ కుమార్ , నవీన్ రావు , రవీందర్ రావు , మాజీ ఎమ్మెల్యేలు గ్యాదరి కిషోర్ , చంటి క్రాంతి కిరణ్ , మాజీ కార్పొరేషన్ సభ్యులు మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి , బాలమల్లు , ఏరోళ్ల శ్రీనివాస్ , మెదక్ మరియు పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జి కంటారెడ్డి తిరుపతి రెడ్డి , ఆదర్శ్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి భక్తులు, గురుస్వాములు, వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన స్వాములు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.స్వామియే శరణం అయ్యప్ప!

మాజీ భారత ప్రధానమంత్రి, ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరా గాంధీ 109వ జయంతి సందర్భంగా ఘన నివాళులు



కుత్బుల్లాపూర్ నవంబర్ 19(ప్రజా జ్యోతి) నవంబర్ 19న మాజీ భారత ప్రధానమంత్రి, భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ 109వ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో డీసీసీ కమిటీ సభ్యులు, అధ్యక్షులు, మహిళలు , నాయకులు పాల్గొని దేశానికి ఇందిరా గాంధీ అందించిన సేవలను, ఆమె ధైర్యసాహసాలను మరియు దేశాభివృద్ధికి చేసిన కృషిని స్మరించుకున్నారు.

విద్యార్థులకు ఏఐ సాంకేతిక పరిజ్ఞానంపై మగాహన.. పదజాల కరదీపిక ఆవిష్కరణ

ఆధునిక సాంకేతిక యుగంలో ఏఐపై పట్టు అవసరం.. ప్రిన్సిపాల్ ఆర్.నాగేంద్ర బాబు





అబ్దుల్లాపూర్ మెట్టు/ నవంబర్ 19 (ప్రజాజ్యోతి) మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థుల్లో కృత్రిమ మేధస్సు (ఏఐ)పై అవగాహన పెంపొందించేందుకు ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా కళాశాల సెమినార్ హాల్‌లో ఏఐ సాంకేతిక పదజాలంతో రూపొందించిన ప్రత్యేక హ్యాండ్‌బుక్‌ను ఘనంగా ఆవిష్కరించారు.రచయిత జోసెఫ్ ఆంథోనీ రూపొందించిన ఈ కరదీపికలో కృత్రిమ మేధస్సు ప్రాధాన్యత, దాని అవసరాలు, వివిధ రంగాల్లో వినియోగం, ఏఐకి సంబంధించిన సాంకేతిక పదజాలాన్ని సరళమైన రీతిలో వివరించారు. విద్యార్థులు ఏఐ పరిజ్ఞానాన్ని సులభంగా అర్థం చేసుకుని, తమ విద్యాభ్యాసంలో వినియోగించుకునేలా ఈ పుస్తకాన్ని రూపొందించడం విశేషం.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. నాగేంద్ర బాబు మాట్లాడుతూ.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఏఐ సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కలిగి ఉండటం విద్యార్థులకు ఎంతో అవసరమన్నారు. భవిష్యత్తులో విద్యా, ఉద్యోగ రంగాల్లో రాణించాలంటే ఆధునిక సాంకేతికతపై పట్టు సాధించాలని సూచించారు. ఇలాంటి వినూత్న కార్యక్రమాలు విద్యార్థుల విజ్ఞానాన్ని, నైపుణ్యాలను పెంపొందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఏఐ పదజాలంపై అవగాహన కల్పించడంతో పాటు ఆసక్తికరమైన ప్రశ్నోత్తరాల పోటీ నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. సరైన సమాధానాలు ఇచ్చిన విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అమర్‌నాథ్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఏఐ పరిజ్ఞానాన్ని పుస్తక రూపంలో అందుబాటులోకి తీసుకురావడం తమ అభ్యాసానికి ఎంతగానో ఉపయోగపడుతుందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ జీవిత బీమా పథకం

నేటి నుంచి మొయినాబాద్‌లో ప్రారంభం.. పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మున్సిపల్ చైర్‌పర్సన్ షాబాద్ సోనియా దర్శన్

మొయినాబాద్: నవంబర్ 19 (ప్రజా జ్యోతి)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నవంబర్ 20వ తేదీ శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అర్హులైన కుటుంబాలకు ఈ పథకం ద్వారా ప్రభుత్వ సంక్షేమ ప్రయోజనాలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ షాబాద్ సోనియా దర్శన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, అందులో భాగంగానే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభిస్తోందని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు జీవిత బీమా భరోసా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజలకు ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు కష్టకాలంలో కుటుంబాలకు అండగా నిలవడానికి ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులకు చెందిన అర్హులైన లబ్ధిదారులు, సంబంధిత కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలను అర్హులైన ప్రతి ఒక్కరూ పొందేలా ప్రజలు ముందుకు రావాలని కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభ కార్యక్రమంలో భాగస్వాములై ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని చైర్‌పర్సన్ షాబాద్ సోనియా దర్శన్ విజ్ఞప్తి చేశారు.



కాలనీల సమస్యల పరిష్కారానికి అధికారుల పరిశీలన

బోయిన పల్లి, నవంబర్ 19 (ప్రజా జ్యోతి): ఓల్డ్ బోయినపల్లి డివిజన్ పరిధిలోని పి.వి. ఎంక్లేవ్ సీనియర్ సిటిజన్ పార్క్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఎస్టిమేషన్ కొలతలు చేపట్టారు. అలాగే వల్లభ్ నగర్, విఠల్ ఎంక్లేవ్ కాలనీల్లో డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి వాటర్ వర్క్స్ మేనేజర్ నవీన్‌తో కలిసి అధికారులు కొలతలు తీసుకున్నారు. ఎంపీ ఈటల రాజేందర్ చొరవతో త్వరితగతిన నిధులు మంజూరు చేయించి పనులు పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగుల తిరుపతి, జిల్లా నాయకులు రవికుమార్, అశోక్ యాదవ్, హర్జిత్ సింగ్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కాకర్ల రమేష్, డివిజన్ జనరల్ సెక్రటరీ నాగరాజు, అంజన్నతో పాటు మున్సిపల్ అధికారులు, వాటర్ వర్క్స్ మేనేజర్ నవీన్, వర్క్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





ఉప్పల్ భాగాయత్ లో లక్ష దిపోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభం





ఉప్పల్, నవంబర్ 19, (ప్రజాజ్యోతి): ఉప్పల్ భాగాయత్‌లో ఘనంగా లక్ష దీపోత్సవ వేడుకలను బ్రాహ్మణులు వేదమంత్రాలతో గణపతి పూజ తో ప్రారంభించారు, అనంతరం స్వామివారికి పూజలు అభిషేకములతో లక్ష దీపాలను వెలిగించి లక్ష దీపోత్సవం ఉప్పల్ బాగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు,ఈ సందర్భంగా ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలు, రంగురంగుల అలంకరణలతో సుందరంగా తీర్చిదిద్దారు . భారీ వేదికను ఏర్పాటు చేసి, భక్తులు దీపాలు వెలిగించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.లక్ష దీపాల వెలుగులతో ఉప్పల్ భాగాయత్ ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది . ఈ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు, ఈ సందర్భంగా మేకల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 19 నుండి 24 వరకు వేడుకలు జరుపుతామని అన్నారు, భక్తి, ఆధ్యాత్మికత, దీపకాంతులతో ఉప్పల్ భాగాయత్ వెలుగుల పండుగకు వేదిక గా నిలిచింది

రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్రాలు అందించాలి

గతంలో రైతు సంఘాలకు అప్పగిస్తే నిర్లక్ష్యం వెంటాడింది...!

ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న పలువురు రైతులు





పెద్దేముల్ తాండూర్ నవంబర్ 19 ప్రజాజ్యోతి:- ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వ్యవసాయ యంత్రాలను రాయితీపై అందించడంతో రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని పలు రైతులు ప్రభుత్వ అన్ని డిమాండ్ చేస్తున్నారు. (కస్టమర్ ఐరింగ్స్ సెంటర్) పేరుతో రైతు సంఘాలకు అప్పగిస్తే వ్యవసాయ యంత్రాలు పరమతలకు గురవడంతో మూలకు పడేయాల్సిన పరిస్థితి వచ్చిందని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు వ్యక్తిగతంగా నేరుగా రాయితీ ద్వారా వ్యవసాయ యంత్రాలను అప్పగిస్తే వ్యవసాయ అవసరాలకు వినియోగించుకోవడంతో పాటు అవసరమైన రైతులకు అద్దెకు కూడ ఇచ్చేందుకు వీలవుతుందని గుర్తు చేస్తున్నారు. నేరుగా రైతులకు రైతుపై వ్యవసాయ యంత్రాలను మంజూరు చేస్తే యంత్రాల మరమ్మత్తుల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవడంతో దీరకాలం పాటు వినియోగించుకునేందుకు అవకాశం ఉంటుందని రైతులు కోరుతున్నారు. గతంలో పెద్దేముల్ మండలానికి చెందిన కొందరు రైతు సంఘాలకు మంజూరు చేసిన వ్యవసాయ యంత్రాలలో ట్రాక్టర్ తుప్పు పట్టిపోయి వ్యవసాయానికే పనికి రాకుండా పాడై పోయిందని పలువు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి రైతులకు నేరుగా రాయితీపై వ్యవసాయ యంత్రాలను మంజూరు చేసేందుకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు.

మోత్కూరు జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు “షీ” టీమ్ అవగాహన

మహిళలు, బాలల భద్రతే లక్ష్యం -- పోక్సో, నిర్భయ చట్టాలు, సైబర్ మోసాలపై వివరణ





పరిగి, నవంబర్ 19 (ప్రజాజ్యోతి): వికారాబాద్ జిల్లా దోమ పోలీస్ స్టేషన్ పరిధిలోని మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరిగి సబ్ డివిజన్ “షీ” టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా (ఐపీఎస్), పరిగి డీఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు గురువారం ఈ కార్యక్రమం జరిగింది.

“మహిళల, బాలల భద్రతే మా లక్ష్యం” అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఇన్‌చార్జి నరసింహులు, సిబ్బంది పాల్గొని మహిళలు, బాలలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టంపై విద్యార్థులకు వివరించారు. అత్యవసర సమయాల్లో 100, 112 నంబర్లకు డయల్ చేయాలని, షీ టీమ్ నంబర్ 181ను సంప్రదించాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడినవారు 1930కి, చైల్డ్ లైన్ కోసం 1098కి, యాంటీ డ్రగ్ సమాచారం కోసం 1908కి ఫోన్ చేయాలని తెలిపారు. అలాగే సీసీ కెమెరాల ప్రాధాన్యం, గుడ్ టచ్--బ్యాడ్ టచ్, బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాల నిర్మూలన, కమ్యూనిటీ పోలీసింగ్, మానవ అక్రమ రవాణా, మద్యపాన నిషేధం, ట్రాఫిక్ నిబంధనలు, ఆన్‌లైన్ బ్యాంకింగ్ మోసాలు, గంజాయి, డ్రగ్స్ నిర్మూలన, జెండర్ ఈక్వాలిటీ, జెండర్ సెన్సిటివిటీ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలరాజు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులతో పాటు షీ టీమ్ సభ్యులు సావిత్రి, శోభ పాల్గొన్నారు.

అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ నవంబర్ 19(ప్రజా జ్యోతి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని గాజులరామారం డివిజన్ లోని ఉషోదయ కాలనీ అదేవిధంగా సుభాష్ నగర్ డివిజన్ లోని ఎస్.ఆర్. నాయక్ నగర్‌లో నిర్వహించిన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని ఆ అయ్యప్ప స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆ అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమాల్లో పడి పూజ నిర్వాహకులు సురేందర్ రెడ్డి మరియు యేసుబాబు స్థానిక కాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి, వెంకన్న తో పాటు అయ్యప్ప సేవా సమితి సభ్యులు, స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ సేవలు దేశానికి చిరస్మరణీయం

మొయినాబాద్‌లో ఘనంగా భారతరత్న ఇందిరాగాంధీ 109వ జయంతి వేడుకలు



మొయినాబాద్: నవంబర్ 19 (ప్రజా జ్యోతి) భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళగా పేరుగాంచిన భారతరత్న శ్రీమతి ఇందిరాగాంధీ 109వ జయంతి వేడుకలను మొయినాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొలిగిద్ద సత్యనారాయణ, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు అవురం విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. దేశ సమగ్రత, సమైక్యత కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానీయురాలు ఇందిరాగాంధీ అని నాయకులు కొనియాడారు. దేశ అభివృద్ధికి ఆమె చేసిన సేవలు, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆమె చేసిన కృషిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరి సతీష్, మున్సిపల్ చైర్‌పర్సన్ దుబ్బ సోనియా దర్శన్, టీపీసీసీ సభ్యుడు దర్శన్, మండల మాజీ అధ్యక్షుడు తమ్మలి నరేందర్ రెడ్డి, మానయ్య, రవీందర్ రెడ్డి, గణేష్ గౌడ్, కరణ్, కౌన్సిలర్లు గీత, వనదాక్షి, వెంకట్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, యాదగిరి, సంజీవరావు, ఎస్సీ సెల్ నాయకులు గరుగు రాజు, కుమార్, దేవదాసు, మండల పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని ఇందిరాగాంధీకి ఘనంగా నివాళులర్పించారు.

తాడ్‌బండ్ హనుమాన్ ఆలయంలో అయ్యప్ప స్వాములకు ఎనిమిదో రోజు అల్పాహార వితరణ

.అయ్యప్ప స్వాముల సేవలో ఎమ్మెల్యే శ్రీగణేష్.. భక్తిశ్రద్ధలతో అల్పాహార పంపిణీ





బోయిన్ పల్లి, నవంబర్ 19.(ప్రజా జ్యోతి): అయ్యప్ప స్వాముల 41 రోజుల మండల దీక్షను పురస్కరించుకుని సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆధ్వర్యంలోని శ్రీగణేష్ ఫౌండేషన్ ద్వారా తాడ్‌బండ్ హనుమాన్ ఆలయంలో ఎనిమిదో రోజు అల్పాహార వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ అయ్యప్ప స్వాములకు భక్తిశ్రద్ధలతో అల్పాహారం అందించి, వారి సేవలో భాగస్వాములయ్యారు. భక్తితో పాటు సేవాభావాన్ని పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు.అయ్యప్ప స్వాముల ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆకాంక్షించారు.

ప్రజా సమస్యకు స్పందన.. దుండిగల్ సర్కిల్ భౌరంపేట్ లో చిన్నారులకు టీకాల పంపిణీ ప్రారంభం భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి



కుత్బుల్లాపూర్ నవంబర్ 19(ప్రజా జ్యోతి) దుండిగల్ సర్కిల్ పరిధిలో వైద్య ఆరోగ్య శాఖలో సిబ్బంది కొరత, కాంట్రాక్ట్ ఉద్యోగుల ఆందోళనల కారణంగా చిన్నారులకు టీకాలు అందక తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఇటీవల పత్రికా ముఖంగా ప్రభుత్వ దృష్టికి సమస్యను తీసుకెళ్లిన విషయం తెలిసిందే. ఈ కథనానికి స్పందనగా భౌరంపేట్ లో చిన్నారులకు టీకాలు అందించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా పీహెచ్‌సీ కేంద్రాల్లో టీకాల కార్యక్రమం సక్రమంగా జరగకపోవడంతో చిన్నారుల తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యను ప్రజల పక్షాన వెలుగులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ప్రజా సమస్యలను సంబంధిత అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో పత్రికల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. అయితే, టీకాల పంపిణీ ఒక్కరోజుకే పరిమితం కాకుండా దుండిగల్ సర్కిల్ పరిధిలోని అన్ని పీహెచ్‌సీలలో నిరంతరాయంగా కొనసాగించాలని, వైద్య ఆరోగ్య శాఖలో నెలకొన్న సిబ్బంది కొరతను పరిష్కరించాలని కోరారు. ఈ నెల 22న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా అవసరమైన సిబ్బందిని ముందుగానే సమకూర్చాలని నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి కోరారు.ం

పోచమ్మ తల్లి విగ్రహం తొలగించే యత్నం!

ఆలయాన్ని సందర్శించిన మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్



చేవెళ్ల నవంబర్ 19 (ప్రజా జ్యోతి): చేవెళ్ల అంగడి బజార్ కాలనీలోని శ్రీ పోచమ్మ తల్లి ఆలయంలో గుర్తుతెలియని వ్యక్తులు అమ్మవారి విగ్రహాన్ని తొలగించేందుకు ప్రయత్నించడంతో స్థానికంగా కలకలం రేగింది. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సమత వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ రాము గౌడ్, స్థానిక కౌన్సిలర్ కళ్యాణి యాదగిరి ఆలయాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ సమత వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆలయాల పవిత్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతని, ఇలాంటి ఘటనలు జరగడం బాధాకరమన్నారు. ఘటనపై పోలీసులకు తెలియజేసి బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకునేలా చూస్తామని, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. ఆలయ భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరారు.

చేయూత పింఛన్లతో పేదల కళ్ళల్లో ఆనందం

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ..



కొత్తూరు నవంబర్ 19 (ప్రజా జ్యోతి) అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందాలనేదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామంలో ఏర్పాటు చేసిన చేయూత పింఛన్ల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై సర్పంచ్ బోకులు శ్రీరాములుతో కలిసి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు తమ కళ్ళల్లో ఆనందాన్ని వ్యక్తం చేస్తూ తమకు ఆర్థిక భరోసా కల్పించిన ప్రభుత్వానికి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుంధతి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ అంబటి ప్రభాకర్,మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్,ఉప సర్పంచ్ రాములు గౌడ్,వార్డు సభ్యుడు బోకుల రాజు,గ్రామ కమిటీ అధ్యక్షుడు దయ్యాల మల్లేష్, కాంగ్రెస్ నాయకులు వడ్డే శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు ఎండిఎంఏ డ్రగ్స్ అక్రమ రవాణా.!

49 గ్రాముల డ్రగ్స్ స్వాధీనం, ఇద్దరు నిందితుల అరెస్ట్

ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి వెల్లడి

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి: సిఐ

ఇబ్రహీంపట్నం నవంబర్ 19 ప్రజాజ్యోతి:యువత మాదకద్రవ్యాలకు బానిసలై తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని సిఐ మహేందర్ రెడ్డి తెలిపారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉప్పరిగూడ ప్రాంతంలో 49 గ్రాముల డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా విక్రయాలపై ఉక్కుపాదం మోపే చర్యల్లో భాగంగా, షాద్‌నగర్ ఎస్ఓటి టీమ్, ఇబ్రహీంపట్నం పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి మొత్తం 49 గ్రాముల ఎండిఎంఏ మాదకద్రవ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మొదటి నిందితుడు అబ్దుల్ మిషాల్ డ్రగ్స్ కొనుగోలు, సరఫరా విక్రయాల వ్యవహారాలను సమన్వయం చేస్తున్న ప్రధాన వ్యక్తిగా ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. ఇబ్రహీంపట్నం సీఎం మహేందర్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం, షాద్‌నగర్ ఎస్ఓటి టీమ్, ఇబ్రహీంపట్నం పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు, గురువారం ఉప్పరిగూడ రోడ్డులోని పెద్ద చెరువు సమీప ప్రాంతంలో నిఘా ఏర్పాటు చేసి ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారించారు. ఎ1 అబ్దుల్ మిషాల్ ఈ డ్రగ్స్ వ్యవహారంలో కీలక వ్యక్తిగా వ్యవహరిస్తూ, బెంగళూరుకు చెందిన పీటర్ పప్పీ అనే వ్యక్తితో సంబంధాలు కలిగి ఉండి, మాదకద్రవ్యాల కొనుగోలు సరఫరా వ్యవహారాలను నిర్వహిస్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో వెళ్లడైందని సిఐ తెలిపారు. ఈ క్రమంలో తారిఖ్ ఈనెల 15న బెంగళూరుకు వెళ్లి పీటర్ పప్పీ వద్ద నుండి సుమారు 49 గ్రాముల ఎండిఎంఏ మాదకద్రవ్యాన్ని సేకరించినట్లు





విచారణలో తెలిపాడు. ఈ డ్రగ్స్ కొనుగోలుకు సంబంధించి సుమారు 66 వేల ఆర్థిక లావాదేవీ జరిగినట్లు కూడా దర్యాప్తులో వెల్లడైంది. అనంతరం ఈ మాదకద్రవ్యాలను హైదరాబాద్‌కు తీసుకువచ్చి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో పోలీసులకు పట్టుబడ్డారు.

పోలీసుల తదుపరి దర్యాప్తు...

ఈ కేసులో ప్రధాన నిందితుడిగా గుర్తించిన ఎ1 అబ్దుల్ మిషాల్ పాత్ర, అతనికి డ్రగ్స్ సరఫరా చేస్తున్న బెంగళూరుకు చెందిన పీటర్ పప్పీతో ఉన్న సంబంధాలు, డ్రగ్స్ కొనుగోలు కోసం జరిగిన ఆర్థిక లావాదేవీలు ఇతర వ్యక్తుల ప్రమేయంపై పోలీసులు సమగ్రంగా దర్యాప్తు చేస్తున్నారు. పరారీలో ఉన్నట్లు భావిస్తున్న సరఫరాదారు పీటర్ పప్పీని గుర్తించి పట్టుకునేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాలను ఫోరెన్సిక్ పరీక్షలకు పంపించే ప్రక్రియతో పాటు, ఇతర సాంకేతిక ఆధారాలను కూడా పరిశీలిస్తున్నారు.

యువత మాదకద్రవ్యాలకు బానిసలు కావొద్దు...

యువత మాదకద్రవ్యాలకు బానిసలై తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దు. డ్రగ్స్ కొనుగోలు, వినియోగం, విక్రయాలు మరియు అక్రమ రవాణాకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని సిఐ హెచ్చరించారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజలు పోలీసులకు సహకరించాలని, డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సిఐ మహేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

వికారాబాద్‌లో బోరుబావుల తవ్వకాలపై ఉక్కుపాదం.

అనుమతి లేకుండా బోరు వేస్తే సీజ్, క్రిమినల్ కేసులు

యాసంగిలో వరి కాకుండా ఆరుతడి పంటలే సాగు చేయండి

జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 19(ప్రజా జ్యోతి): జిల్లాలో భూగర్భ జలాలు ప్రమాదకర స్థాయికి పడిపోవడంతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల కారణంగా రాష్ట్రంలోనే అత్యంత లోతులో 13.54 మీటర్లకు భూగర్భ జలమట్టాలు పడిపోయాయని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో బోరుబావుల తవ్వకాలపై కఠిన ఆంక్షలు విధిస్తూ కీలక ఆదేశాలు జారీ చేశారు. కొత్త బోరుబావుల తవ్వకాలకు అనుమతుల కోసం మీ-సేవ ద్వారానే దరఖాస్తు చేసుకోవాలని, ఆన్‌లైన్ అనుమతి పత్రం లేకుండా తవ్వకాలు చేపడితే బోర్లు, రిగ్గులను సీజ్ చేయడంతో పాటు వాల్టా చట్టం కింద క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. భూగర్భ జల శాఖ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, మీ-సేవ అనుమతి లేని బోరు రిగ్గులపై కూడా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. పరిశ్రమలకూ కఠిన నిబంధనలు: జిల్లాలోని పరిశ్రమలు వ్యర్థ జలాలను శుద్ధి చేసి తిరిగి వినియోగించుకోవాలని, జీరో లిక్విడ్ డిశ్చార్జ్ విధానం అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పరిశ్రమలో ఇంకుడు గుంతలు, వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలు ఏర్పాటు చేయాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలతో పాటు మూసివేత చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యాసంగిలో ఆరుతడి పంటలకే ప్రాధాన్యం: భూగర్భ జలాల కొరత దృష్ట్యా రానున్న యాసంగిలో రైతులు వరి సాగుకు దూరంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. జొన్న, రాగి, శనగ, కంది, వేరుశనగ, పొద్దుతిరుగుడు వంటి తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయాలని కోరారు. కూరగాయల సాగులో బిందు, తుంపర సేద్య పద్ధతులను అనుసరించాలని సూచించారు. రైతులు అవసరమైన మేరకే నీటిని వినియోగించాలని, వరద సేద్యాన్ని నివారించాలని విజ్ఞప్తి చేశారు. గృహ అవసరాల్లోనూ నీటి వృథాను అరికట్టి, ట్యాంకుల పొంగిపొర్లడం, నీటి లీకేజీలను నియంత్రించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించేందుకు భూగర్భ జలాల పరిరక్షణలో ప్రజలు, రైతులు, పరిశ్రమల యజమానులు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు. మరిన్ని వివరాలకు స్థానిక



తహశీల్దార్ లేదా జిల్లా భూగర్భ జల అధికారిని సంప్రదించాలని సూచించారు.

గొగ్య నాయక్ తాండలో 12 నూతన చేయూత పెన్షన్ల పంపిణీ

అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం సర్పంచ్ భాస్కర్ నాయక్

చౌడాపూర్ మండలం (ప్రజా జ్యోతి) నవంబర్ 19 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని గొగ్య నాయక్ తాండ గ్రామపంచాయతీలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నూతనంగా మంజూరైన 12 చేయూత పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.మంజూరైన పెన్షన్లలో మూడు దివ్యాంగుల పెన్షన్లు,మూడు ఒంటరి మహిళల పెన్షన్లు,ఆరు వితంతు పెన్షన్లు ఉన్నాయి.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భాస్కర్ నాయక్ మాట్లాడుతూ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయని అన్నారు.అర్హులైన పేదలకు పెన్షన్లు మంజూరు కావడం సంతోషకరమని పేర్కొన్నారు.పేద,బడుగు,బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని హామీ



ఇచ్చారు.నూతనంగా పెన్షన్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాస్కర్ నాయక్,పంచాయతీ కార్యదర్శి మహేష్ కుమార్,వార్డు సభ్యురాలు లక్ష్మీబాయి,గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బస్వాపూర్ ముదిరాజ్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా బోయిని గోపాల్



బంట్వారం, నవంబర్ 19 : (ప్రజాజ్యోతి): మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామంలో గురువారం ముదిరాజ్ సంఘం గ్రామ కమిటీ ఎన్నిక నిర్వహించారు, మండల అధ్యక్షుడు మెహన్ ముదిరాజ్, యువజన అధ్యక్షుడు ఎం,నరేశ్ ఆధ్వర్యంలో గ్రామాధ్యక్షుడిగా బోయిని గోపాల్ ముదిరాజ్, ఉపా ధ్యాయులుగా పూలపల్లి హన్మంతు, సంకూరు శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యువజన అధ్యక్షుడిగా సీత నవీన్, ఉపాధ్యక్షుడిగా పులిపల్లి సాయి ఎన్నికయ్యారు. గ్రామ అధ్యక్షుడిగా బోయిని గోపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ఎన్నికైన యూత్ కమిటీ సభ్యులు సంఘం అభివృద్ధికి, ముదిరాజ్ యువత ఐక్యతకు కృషి చేసిన వారు సూచిం చారు. యువతను సంఘటితం చేస్తూ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించాలని ఆయన ఉన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు శాఖ రాములు, సంఘం నాయకులు, హనుమయ్య, లక్ష్మయ్య, నర్సింలు, బాలయ్య, పురుషోత్తం, రాచన్న, నరేష్, ప్రభు ఉన్నారు.

తాండూర్ నియోజకవర్గ బీసీ యువజన సంఘం అధ్యక్షుడుగా రాము గౌడ్ నియామకం



ముషీరాబాద్ నవంబర్ 19 ప్రజాజ్యోతి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మరియు బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈడిగ శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదిగా మైల్వార్ గ్రామం బషీరాబాద్ మండల్ కి చెందిన రాము గౌడ్ ని తాండూర్ నియోజకవర్గ బీసీ యువజన సంఘం అధ్యక్షుడిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాము గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ అవకాశాన్ని కల్పించిన జాతీయ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గారికి రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ గారికి ధన్యవాదాలు తెలుపుతూ రానున్న రోజుల్లో బీసీల అభివృద్ధి కోసం బీసీల హక్కుల సాధన కోసం బీసీలను రాజకీయంగా చైతన్య పరచడమే కాకుండా బీసీలు అన్ని రంగాలలో రాణించాలి అని వాళ్ళ అభివృద్ధి కోసం నిరంతరం తనవంతు కృషి చేస్తానని బీసీ యువజన సంఘాన్ని తాండూర్ నియోజకవర్గంలో నీ మండలాల కమిటీలు వేసి బలోపేతం చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాంకుర్మ గారు బిసి సంక్షేమ సంఘం కార్యనిర్వాక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజు తదితరులు పాల్గొన్నారు

తాండూరులో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు



తాండూరు నవంబర్ 19 ప్రజా జ్యోతి :- భారత మాజీ ప్రధాని దివంగత నేత ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం రోజు తాండూరు పట్టణంలోని ఇందిరా చౌక్ వద్దగల ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బాతుల నాగరాజ్, పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని దివంగత నేత ఇందిరమ్మ (గాంధీ) పేద ప్రజలకు దేశానికి చేసిన సేవ మరువలేనిది అని గుర్తు చేశారు. ఇప్పటికీ ఎంతోమంది పేదల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయురాలు ఇందిరా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలి

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా: గిరిజన సంక్షేమ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విధిగా సమయపాలన పాటిస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని గిరిజన సంక్షేమ శాఖ అకాడమిక్ మానిటరింగ్ మొబిలైజింగ్ ఆఫీసర్ (ంఅఓ) పి. ఉద్ధవ్ సూచించారు. గురువారం దంతన్‌పల్లి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని పలు గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలలను ఆయన ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని భీమ్‌జీగూడ, బుగ్గగూడ, చింతనమాదర, మర్కగూడ, నాగుగూడ పాఠశాలలను సందర్శించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల అభ్యసన స్థాయిని మరింత మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. నిర్దిష్ట సమయపాలన పాటిస్తూ, బోధనా ప్రణాళిక ప్రకారం పాఠ్యాంశాలను పూర్తి చేయాలని తెలిపారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను నిరంతరం అంచనా వేస్తూ, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి విద్యార్థి మెరుగైన విద్యా ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని కోరారు.

ఈ పర్యటనలో ఎస్ సి ఆర్ పి కనక కైలాస్ పాల్గొన్నారు.

తుంటి ఎముక చికిత్సలో యశోదలో అత్యాధునిక వైద్య విధానం

– సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ బ్రిజేష్ కిడియూర్

పెద్దపల్లి : తుంటి ఎముక విరుపులకు అత్యాధునిక వైద్య విధానా లతో పెద్ద శస్త్రచికిత్స అవసరం లేకుండానే మెరుగైన చికిత్స అందించవచ్చని సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ బ్రిజేష్ కిడియూర్ తెలిపారు. గు రువారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో తుంటి ఎముక విరుపుల చికిత్సలో అందుబాటులోకి వచ్చిన నూతన సాంకేతికతను వివరించారు.సాధారణంగా తుంటి ఎముక విరిగినప్పు డు కీలును పూర్తిగా మార్చడం, ఎముకను తిరిగి అతికించడం అనే రెండు మార్గాలు ఉంటాయ ని, అయితే కీలు మార్పిడి శస్త్రచికిత్స పెద్దది కావడం వల్ల రక్తస్రావం ఎక్కువగా జరగడంతో పాటు ఆపరేష న్ తర్వాత ఇన్ఫెక్షన్ సోకే ప్రమాదం ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమస్యలకు పరిష్కారంగా ఎముకలు బలహీనంగా ఉన్నవారికి పీఎఫ్ఎన్ఏ విత్ సిమెంట్ ఆగ్మెంటేషన్ అనే ఆధునిక పద్ధతిని ఉపయోగిస్తున్నట్లు వెల్లడించారు. ఈ విధానంలో చిన్న రంధ్రం ద్వారా ప్రపంచంలోనే అత్యుత్తమమైన జాన్సన్ అండ్ జాన్సన్ టైటానియం రాడ్‌ను అమర్చి, ఎముక బలహీనంగా ఉన్న చోట బోన్ సిమెంట్ నింపడం ద్వారా గట్టి పట్టు వచ్చేలా చేస్తామని వివరించారు. చాలా తక్కువ సమయం లో, ఎలాంటి రిస్క్ లేకుండా పూర్తయ్యే ఈ శస్త్రచికిత్స ద్వారా రోగులు ఆపరేషన్ జరిగిన మరుసటి రోజు నుంచే మంచంపై కూర్చోవ డమే కాకుండా, కాలకృత్యా లు తీర్చుకోవడం వంటి పనులను సులభంగా చేసుకోవచ్చని బ్రిజేష్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మార్కెటింగ్ మేనేజర్ లక్ష్మణరావు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ధ్యానం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేశామని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. కరీంనగర్ లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్యతో కలిసి మేయర్ కొలగాని శ్రీనివాస్ ధ్యానం కొనుగోలు ప్రారంభం చేశారు. అనంతరం నగరపాలక సంస్థ పరిదిలోని బొమ్మకల్ ప్రాంతంలో కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి... ధ్యానం తూకం వేశారు. ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ కొలగాని శ్రీనివాస్ కు రైతులు, రైతు సంఘ నాయకులు శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ....రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ధ్యానం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టామని తెలిపారు. కొనుగోలు కేంద్రం లో రైతులకు అవసరమైన గన్ని బ్యాగులు, టార్పలిన్లు అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. కాంటా వేసిన వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించే విధంగా రవాణా చర్యలు తీస్కువేలా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రైతులు తేమ శాతం లేకుండ ధాన్యం ఆరబెట్టాలని... తేమ శాతం లేకుండా ఉంటేనే సరైన ధర వచ్చే అవకాశం ఉందని సూచించారు. రైతులు కూడ నాణ్యమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ప్రభుత్వాలు కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలని పిలుపు నిచ్చారు. రైతులు ధళారుల మాటలు నమ్మి మోసపోకూడదని సూచించారు.

జర్నలిస్టులకు ఎల్లవేళలా అండగా ఉంటా..!

ఏఎంసీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్

టియూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీధర్‌కు ఘన సన్మానం



వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 19(ప్రజా జ్యోతి): జర్నలిస్టుల సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అండగా ఉంటానని వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్ స్పష్టం చేశారు. టీయూడబ్ల్యూజే (ఐజేయు) వికారాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎ6 వెలుగు ప్రతినిధి కొత్తపల్లి శ్రీధర్‌ను గురువారం వికారాబాద్ ఏఎంసీ కార్యాలయంలో చాపల శ్రీనివాస్ ముదిరాజ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే కీలక బాధ్యతను జర్నలిస్టులు నిర్వర్తిస్తున్నారని కొనియాడారు. సమాజంలో ప్రజా సమస్యల పరిష్కారానికి జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. జర్నలిస్టులతో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, వారి వృత్తిపరమైన సమస్యలు, సంక్షేమం విషయంలో తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు ఏ అవసరం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు చుక్కన్న, వెంకటేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కుల్కచర్ల మండల కేంద్రంలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



కుల్కచర్ల మండల నవంబర్ 19 (ప్రజా జ్యోతి) మండల కేంద్రంలో ఈరోజు మాజీ ప్రధానమంత్రి, భారతరత్న ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి కుల్కచర్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు నాయకులు ముందుగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ ఐక్యత సమగ్రత కోసం ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు పేదల సంక్షేమం దేశ అభివృద్ధి కోసం ఆమె తీసుకున్న నిర్ణయాలు నేటికీ ఆదర్శప్రాయమని అన్నారు ఆమె ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పీఏసీఎస్ చైర్మన్ భీమిరెడ్డి ఏఎంసీ చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్ పాల్గొని పూలమాలతో నివాళులర్పించారు వీరితో పాటు వివిధ గ్రామాల గ్రామ నాయకులు మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు

పసుపు ధర సరికొత్త రికార్డు

వరంగల్ : తెలంగాణ పసుపు రైతులకు ఊరటనిచ్చే పరిణామం చోటుచేసుకుంది. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో పసుపు ధర సరికొత్త రికార్డు సృష్టించింది. క్వింటాల్ పసుపు గరిష్ఠంగా రూ.19,253 పలకడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్‌లో జరిగిన ఈ-వేలంలో నాణ్యమైన పసుపు కోసం వ్యాపారుల మధ్య పోటీ నెలకొనడంతో ధర ఒక్కసారిగా పెరిగింది. ఈ నెల 22వ తేదీన నమోదైన గరిష్ఠ ధర రూ.13,319తో పోలిస్తే తాజా వేలంలో ఏకంగా రూ.6 వేల వరకు పెరుగుదల కనిపించింది. మార్కెట్ చరిత్రలోనే క్వింటాల్ పసుపునకు ఈ స్థాయిలో ధర లభించడం విశేషంగా నిలిచింది.కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో సోమవారం నిర్వహించిన ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్ (ఈ-నామ్) ఈ-వేలంలో కాడి, గోళ రకం పసుపును రైతులు విక్రయానికి తీసుకొచ్చారు. మొత్తం 10 మంది రైతులు 99 బస్తాల పసుపును మార్కెట్‌కు తీసుకువచ్చారు. ఇందులో ఏడుగురు రైతులు 69 బస్తాల కాడి రకం పసుపును.. ముగ్గురు రైతులు 30 బస్తాల గోళ రకం పసుపును విక్రయానికి ఉంచారు. ఈ వేలంలో కాడి రకం పసుపునకు అత్యధికంగా క్వింటాల్‌కు రూ.19,253 ధర లభించింది. కనిష్ఠ ధర రూ.15,589గా నమోదైంది. సగటు ధర రూ.19,252గా ఉన్నట్లు మార్కెట్ గణాంకాలు వెల్లడిస్తున్నాయి.గోళ రకం పసుపు విషయానికి వస్తే గరిష్ఠ ధర క్వింటాల్‌కు రూ.18,566 పలికింది. కనిష్ఠ ధర రూ.8,506గా నమోదవగా.. సగటు ధర రూ.17,469గా ఉంది. రకం, నాణ్యతను బట్టి ధరల్లో వ్యత్యాసం కనిపించినప్పటికీ.. మొత్తంగా మార్కెట్‌లో పసుపునకు మంచి ధరలు లభించడం రైతుల్లో ఆశలు పెంచింది. కేసముద్రం మార్కెట్‌లో పసుపు ధరల పెరుగుదల రైతుల్లో చర్చనీయాంశంగా మారింది. మార్కెట్‌కు వచ్చిన పసుపు నాణ్యత మెరుగ్గా ఉండటంతో వ్యాపారులు కొనుగోలుపై ఆసక్తి చూపినట్లు తెలుస్తోంది పసుపు ధరలు తక్కువ స్థాయిలోనే ఉన్నాయి. ఆ రోజు కాడి రకానికి గరిష్ఠంగా రూ.11,609.. కనిష్ఠంగా రూ.7,011 లభించగా, గోళ



రకానికి గరిష్ఠంగా రూ.10,511, కనిష్ఠంగా రూ.7,011 నమోదయ్యాయి. ఆ ధరలతో పోలిస్తే తాజాగా ధరలు గణనీయంగా పెరిగాయి. కేసముద్రం మార్కెట్‌లో అమలవుతున్న ఈ-నామ్ విధానం ద్వారా వ్యాపారులు ఆన్‌లైన్‌లో బిడ్లు దాఖలు చేసి పంటను కొనుగోలు చేస్తున్నారు. ఈ విధానం ద్వారా కొనుగోళ్లలో పారదర్శకత పెరగడంతో పాటు పంట నాణ్యతను బట్టి ధర నిర్ణయించే అవకాశం ఉంటుందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. తాజా వేలంలో నాణ్యమైన పసుపునకు అధిక ధర లభించడానికి మార్కెట్‌కు వచ్చిన సరుకు నాణ్యత ఒక ముఖ్యమైన కారణంగా కనిపిస్తోంది. కొనుగోలుదారుల మధ్య పోటీ కూడా ధర పెరుగుదలకు కారణమైందని మార్కెట్ విశ్లేషకులు పేర్కొంటున్నారు. మరోవైపు రాష్ట్రంలోని పసుపు సాగు చేసే ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు, నీటి కొరత పంట దిగుబడిపై ప్రభావం చూపినట్లు రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిజామాబాద్, జగిత్యాల, నిర్మల్, మహబూబాబాద్ వంటి ప్రాంతాల్లో పంట ఎదుగుదల, దుంపల పరిమాణం వంటి అంశాలు దిగుబడిని ప్రభావితం చేయవచ్చు. ధరలు పెరగడం రైతులకు ఊరటనిచ్చినా.. పంట దిగుబడి తగ్గిన వారికి మొత్తం ఆదాయం తగ్గనుంది.

పెండింగ్ కేసులపై ఎస్పీ స్పెషల్ ఫోకస్..

త్వరిత దర్యాప్తు, నేర నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రో





వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 19(ప్రజా జ్యోతి): జిల్లాలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రో పోలీస్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు, పోలీస్ స్టేషన్ల వారీగా కేసుల పరిష్కారంపై ఆమె సమీక్షించారు. ఎన్ డి పి ఎస్, సైబర్ క్రైమ్, దొంగతనాలు, మహిళలు, చిన్నారులు, ఎస్సీ, ఎస్టీ సంబంధిత కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ ఐ సి జె ఎస్, సిసిటిఎన్ఎస్, ఈ – సాక్షా ద్వారా డిజిటల్ ఆధారాల సేకరణ, రికార్డుల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో బీట్ వ్యవస్థను బలోపేతం చేసి, పాత నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ పెంచి నేరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు పారదర్శకమైన, మెరుగైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రాజేశ్ మీనా, డీసీఆర్బీ డీఎస్పీ జనయ్య, తాండూరు డీఎస్పీ యాదయ్య, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, ఏఆర్ డీఎస్పీ వీరేష్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తెల్ల రేషన్ కార్డుదారులకే ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా!

18 నుంచి 59 ఏళ్ల వయస్సు ఉన్న కుటుంబ యజమానికే అవకాశం



మోమిన్ పేట్ నవంబర్19.(ప్రజా జ్యోతి) వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఇందిరమ్మ కుటుంబ జీవన భీమా పథకం అమలుపై మండల, గ్రామపంచాయతీ స్థాయి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా పథకానికి తెల్ల రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులు అర్హులని, కుటుంబ యజమాని వయస్సు 18 నుంచి 59 సంవత్సరాల మధ్య ఉండాలని నిర్ధారించినట్లు తెలిపారు. ఒక కుటుంబంలో కుటుంబ యజమానికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన కుటుంబాలను గుర్తించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా వివరాలను పరిశీలించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మండల స్థాయి అధికారులు, గ్రామపంచాయతీ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనాలు అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని దిశానిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఇన్‌చార్జి ఎంపీడీవో రాజమల్లయ్య, డిప్యూటీ తహశీల్దార్ సురేష్ కుమార్, గిర్దావర్ శ్రీలత, జీపీవోలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

దివంగులకు చేయూత పెన్షన్లు మంజూరు చేసి ఆదుకోవాలి

వికలాంగుల సంఘం నాయకుడు కావలి నర్సిములు



తాండూరు నవంబర్ 19 ప్రజా జ్యోతి :- అర్హులైన దివ్యాంగులకు ప్రభుత్వం ద్వారా అందిస్తున్న చేయూత పెన్షన్లను మంజూరు చేసి ఆదుకోవాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సిములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రోజు తాండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి ని కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూర్ పట్టణంలో అర్హులైన దివ్యాంగుల పెన్షన్ ల కోసం ఆన్లైన్ లో దరఖాస్తులు నమోదు చేసుకున్నప్పటికీ చేయూత పెన్షన్లు మంజూరు కాలేవని గుర్తు చేశారు. ఇప్పటికైనా స్పందించి దరఖాస్తు చేసిన అందరూ దివ్యాంగులకు చేయూత పెన్షన్లు అందించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.